జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శనివారం 31 అక్టోబర్ 2026
పేజీలు : 8

జిల్లా కలెక్టర్ రాజర్షి షాను కలిసిన సీడబ్ల్యూసీ జనరల్ మేనేజర్ పంకజ్ సింగ్

ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 30,(ప్రజా జ్యోతి)

సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొ రేషన్ (సిడబ్ల్యుసి) జనరల్ మేనేజర్ పంకజ్ సింగ్ శుక్ర వారం ఆదిలాబాద్ జిల్లాలో పర్యటిం చారు. ఈసందర్భం గా జిల్లా కలెక్టర్ రాజర్షి షా ను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశా రు. ఈ సందర్భంగా జిల్లాలో నూతన గోదాముల నిర్మా ణం, ఇప్పటికే ఉన్న నిల్వ స దుపాయాల విస్తరణ, వ్యవ సాయ ఉత్పత్తుల నిల్వ సా మర్థ్యాన్ని పెంపొందించే అం శాలపై ఇరువురు చర్చించా రు. రైతులు పండించిన పం టలను సురక్షితంగా నిల్వ చేసుకునేందుకు అవసరమై న మౌలిక వసతుల కల్పన తో పాటు, జిల్లాలో గోదా ముల నిర్మాణానికి ఉన్న అ వకాశాలను పరిశీలించారు. తద్వారా వ్యవసాయ ఉత్ప త్తుల నిల్వకు మరింత మె రుగైన సదుపాయాలు అం దుబాటులోకి వచ్చేలా చర్య లు తీసుకునే అంశాలపై చ ర్చించారు.

రైతులు యాసంగి పంటలు వే యొద్దన్న ముఖ్యమంత్రి ఆయనకి పదవి ఎందుకు?

రైతులకు నీళ్లివ్వని బీఆర్ ఎస్ కు గర్జించే అర్హత ఎక్క డిది?

చనఖా--కొరటా ప్రాజెక్టు వ్య యం పెంపులోభారీఅవినీతి

ఆదిలాబాద్ అభివృద్ధిని వి స్మరించిన కాంగ్రెస్, బీఆర్ఎ స్

సామాజిక న్యాయాన్ని మా టల్లో కాదు.. చేతల్లోచూపి స్తున్నాం

పాంచజన్య సంకల్ప సభలో కల్వకుంట్ల కవిత తీవ్ర విమ ర్శలు

ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబరు 30: (ప్రజా జ్యోతి)

రైతులను పంటలు వేయ వ ద్దని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పదవిలో కొన సాగే అర్హత కోల్పోయారని, దేశంలో రైతులను పంటలు వేయవద్దని కోరిన ఏకైక ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మా త్రమేనని తెలంగాణ రక్షణ సేన అధినేత కల్వకుంట్ల క విత విమర్శించారు. రైతుల ను పంటలు వేయవద్దన్న ముఖ్యమంత్రి ఆయన పద విలో ఎందుకు కొనసాగుతు న్నారని ప్రశ్నించారు. రైతుల కు సాగునీరు అందించడం లో విఫలమైన

- మిగతా17లో

వియత్నాం విద్యా విధానా లపై అధ్యాయనం... జిల్లాలో అమలుకు ప్రణాళిక

వియత్నాం దేశంలో విద్యా విషయక కార్యక్రమాలను అధ్యయనం చేసిన జిల్లా బృందం

ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 30,(ప్రజా జ్యోతి)

జిల్లా నుంచి ముగ్గురు స భ్యులతో కూడిన బృందం వియత్నాం దేశంలో పర్య టించి అక్కడి విద్యా విధా నాలు, బోధనా పద్ధతులు, విద్యా అభివృద్ధి కార్యక్రమా లను అధ్యయనం చేసింది. ఈ పర్యటనలో జిల్లాకు చెం దిన గడ్డం శశికళ, కట్ట సు జాత, మద్ది లక్ష్మణ్ పాల్గొ న్నారు.పర్యటనలో భాగం గా వియత్నాంలోని ప్రాథమి క, ఉన్నత పాఠశాలలను సందర్శించి అక్కడ అమల వుతున్న విద్యా కార్యక్రమా లు, బోధనా విధానాలు, వి ద్యార్థులకు అందిస్తున్న సౌక ర్యాలను క్షేత్రస్థాయిలో పరిశీ లించారు. అక్కడి విద్యా రం గంలో అనుసరిస్తున్న అభి వృద్ధి కార్యక్రమాలను ఆది లాబాద్ జిల్లాలోనూ అమ లు చేసేందుకు అనువైన అంశాలను గుర్తించి, భవి ష్యత్తులో చేపట్టాల్సిన కా ర్యాచరణపై ప్రణాళిక రూ పొందించారు. ఈ సందర్భం గా శు క్రవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షాను క్యాంపు కా ర్యాలయంలో కలిసి తమ వియత్నాం పర్యటన విశేషా లను వివరించారు. అక్కడ పరిశీలించిన విద్యా విధానా లు, జిల్లాలో అమలు చేయ డానికి రూపొందించిన ప్రణా ళికను కలెక్టర్‌కు తెలియజే శారు. ఈ కార్యక్రమంలో వి ద్యాశాఖ అధికారులు అశో క్, లక్ష్మణ్, తిరుపతి తదిత రులు పాల్గొన్నారు.

బాలల భద్రతపై అవగాహన

బోథ్ అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి) బోథ్ మండలం పొచ్చెర జిల్లా పరిషత్ స్కూల్ లో 'సురక్షిత్ బచ్‌పన్ అభియాన్'లో భాగంగా బాలల భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బోథ్ జూనియర్ సివిల్ కోర్టు న్యాయధికారి కుంభ సందీప్ మాట్లాడుతూ విద్యార్థులకు పోక్సో చట్టం పై,ఆన్‌లైన్ భద్రతపై అవగాహన కల్పించారు. పిల్లల భద్రత అందరి బాధ్యత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏజిపి పంద్రం శంకర్ న్యాయ వాది కుమ్మరి విజయ్ కుమార్ పిసి లైలా అంబాజీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

రైతుల పట్ల బీఆర్ఎస్ కే అధిక ప్రేమ

రైతుల వద్దకు 1న కేటీఆర్ తలమడుగు పర్యటన

బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

రూ 1.17 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

సిరికొండ, అక్టోబర్ 30, (ప్రజా జ్యోతి) రైతులపై అన్ని పార్టీలు కపట ప్రేమ చూపుతున్నాయని, బిఆర్ ఎస్ పార్టీకి మాత్రమే అధిక ప్రేమ ఉందని, అందుకే కేసిఆర్ రైతు సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు చేపట్టారని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాద వ్ స్పష్టం చేశారు. సిరికొండ మండలంలోని పొన్న గ్రామంలో రూ.1 కోటి 17 లక్షలతో వ్యయంతో అభివృద్ధి పనులకు శుక్రవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శంకుస్థాపన, ప్రారంభోత్స వాలు చేశారు. ఈ సందర్భంగా రూ.10 లక్షలతో మహిళ సంఘ భవనం, రూ. 12 లక్షలతో నిర్మించినఅంగన్ వాడి భవనం ప్రారంభోత్సవం, రూ. 20 లక్షలతో నిర్మించినగ్రామ పంచాయతీ భవనం ప్రారంభో త్సవం, రూ. 5 లక్షల సీసీ రోడ్డు, రూ. 40 లక్షలతో కల్వర్టు నిర్మాణానికి భూమిపూజ చేసి రూ. 30 లక్షలతో నిర్మించిన కల్వర్టును ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే దిశగా చర్యలు చేపడతా మని ఎమ్మెల్యేతెలిపారు. విడతల వారిగా గ్రామాల దశదిశ మారుస్తానన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసు కురావాలన్నారు. ఇటీవలే ఇదే పొన్న గ్రామానికి చెంది న రైతు పాండురంగ్ మరణి స్తే బీఆర్ఎస్ పార్టీ తరపున వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వచ్చి రూ. 3 లక్షలు ఆర్థిక సహాయం అందించినా ప్రభుత్వం ఎలాంటి ఆర్థిక సహాయం అందించలేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చలో ఢిల్లీకి కదిలిన కాంగ్రెస్ శ్రేణులు

సోనాల, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి): కేంద్ర ?ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై గళం ఎత్తేందుకు భారీగా తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు. ఓట్ బచావో దేశ్ బచావో అంటూ, ప్రజల సమస్యలపై పోరు బాట పట్టేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో 'చలో ఢిల్లీ' కార్యక్రమానికి బయలుదేరాయి. దేశ రాజధానిలో తలపెట్టిన ఈ నిరసన కార్యక్రమం మరియు బహిరంగ సభలో పాల్గొనేందుకు సోనాల మండలం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పయనమయ్యారు

హిందూ ఉత్సవ సమితి కార్యవర్గం రద్దు - నవంబర్ 5న నూతన కార్యవర్గ ఎన్నిక

అల్లాడి వెంకటేశ్వర్లు, హిందూ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు వెల్లడి

ఖానాపూర్ అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి)ఖానాపూర్ పట్టణ హిందూ ఉత్సవ సమితి నూతన కార్యవర్గ ఎన్నికను రద్దు చేస్తున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షులు అల్లాడి వెంకటేశ్వర్లు ప్రకటించారు. శుక్ర వారం పట్టణంలోని జంగల్ హనుమాన్ ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హిందూ ఉత్సవ సమితి అత్యవసర సమావేశంలో ఆయన ఈ నిర్ణయాన్ని వెల్లడించారు. ఎవరికీ చెప్పకుండా, నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన నూతన కార్యవర్గ ఎన్నిక చెల్లదని, దానిని రద్దు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నూతన కార్యవర్గ ఎన్నికను నవంబర్ 5వ తేదీన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆ రోజు పట్టణంలోని హిందూ బంధువులందరూ పెద్ద సంఖ్యలో హాజరై ఎన్నికను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈసారి ఎన్నికల్లో రాజకీయాలకు అతీతంగా, రాజకీయ పార్టీలతో సంబంధం లేని వారిని, హిందూ ధర్మంపై అంకితభావం కలిగిన వారిని మాత్రమే కార్యవర్గంలోకి తీసుకుంటామని ఆయన అన్నారు. కార్యవర్గ పదవీకాలం రెండు సంవత్సరాలు ఉంటుందని, ఒకసారి హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులుగా పనిచేసిన వారు మళ్లీ అధ్యక్ష పదవికి పోటీ చేయడానికి వీలులేదని నిబంధన విధించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, 11వ వార్డు కౌన్సిలర్ మాజీ మున్సిపల్ చైర్మన్ రాజూర సత్యం, కౌన్సిలర్ నిమ్మల రమేష్, ఖానాపూర్ వీడీసీ అధ్యక్షులు సతీష్ రావు దేశ్పాండే, తిమ్మాపూర్ వీడీసీ అధ్యక్షులు బీసీ రాజన్న, పట్టణ ప్రముఖులు జోగు రాజేశ్వర్, ద్యావతి రాజేశ్వర్, తోట సత్యం, సురేష్, శెట్టి శ్యామ్, సింగ్ లక్ష్మీనారాయణ, గౌరీకర్ రాజు, రాచమల్ల రాజశేఖర్, మధిరె సత్యనారాయణ, ప్రదీప్, మేస సతీష్ రాజేందర్, మాటేరి రాజశేఖర్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

బాధిత రైతు కుటుంబాలకు భరోసాగా కేటీఆర్ పర్యటన: ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, కేటీఆర్ ఈ నెల (నవంబర్) 1న ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పిలుపునిచ్చారు. శు క్రవారం నేరడిగొండ మండల కేంద్రంలో నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడూ.. తలమడుగు మండలంలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలను కేటీఆర్ పరామర్శించనున్నారని తెలిపారు. అనంతరం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించే భారీ బహిరంగ సభలో కేటీఆర్ పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ పర్యటనతో ఆదిలాబాద్ జిల్లా అంతటా గులాబీ చైతన్యం నిండాలని, నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి రైతులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పలువురు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కీలక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

నీటి కుంటల నిర్మాణంతోనే భూగర్భ జలాల వృద్ధి

-ఎంపీడీవో రత్నాకర్ రావు

సోనాల, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి): సోనాల మండలంలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జల సంరక్షణ కార్యక్రమంలో భాగంగా, స్థానిక రైతు లోలపు పోశెట్టి నిర్మిస్తున్న నీటి కుంట నిర్మాణ పనులను శుక్రవారం ఎంపీడీవో రత్నాకర్ రావు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వర్షపు నీటిని సంరక్షించి, భూగర్భ జల మట్టాలను పెంచే లక్ష్యంతో ఈ కుంటల తవ్వకం పనులు వేగంగా సాగుతున్నాయి. ఈ పరిశీలన కార్యక్రమంలో భాగంగా అధికారులు కుంటల లోతు, వైశాల్యం, మరియు మట్టికట్టల నిర్మాణ నాణ్యతను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, "వర్షాకాలంలో వృథాగా పోయే ప్రతీ చుక్క నీటిని ఒడిసిపట్టడానికి ఈ నీటి కుంటలు ఎంతగానో ఉపయోగపడతాయి. దీనివల్ల సమీపంలోని బోరుబావుల్లో నీటి మట్టాలు పెరిగి, రైతులకు సాగునీటి కొరత తీరుతుంది" అని తెలిపారు.

వరకట్న వేధింపుల కేసులో నిందితుడికి 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష

రూ.10,000 జరిమానా

తీర్పు వెలువరించిన న్యాయస్థానం

శిక్ష విధించిన సీనియర్ సివిల్ సషన్స్ న్యాయమూర్తి సీఎం రాజ్యలక్ష్మి

సమర్థవంతమైన దర్యాప్తు, పకడ్బందీగా సాక్ష్యాధారాల సమర్పణతో నేరస్తుడికి శిక్ష

ఉట్నూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు

నిందితుడికి శిక్షపడేలా కృషి చేసిన సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 30,(ప్రజా జ్యోతి) ఉట్నూరు పోలీస్ స్టేషన్ ప రిధిలో నమోదైన వరకట్న వేధింపుల కేసులో నేరం రు జువు కావడంతో నిందితుడికి 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 10,000 జరిమానా విధిస్తూ ఆదిలాబాద్ సీని యర్ సివిల్, సెషన్స్ న్యాయమూర్తి సీఎం రాజలక్ష్మి శుక్రవారం తీర్పు వెలువరించారు.

కేసు వివరాలు ఇలా ఉన్నాయి

గత 23/03/2020 న ఇ చ్చోడ మండలం హీరాపూర్ గ్రామానికి చెందిన చౌహాన్ సంతోష్ (30), గోవింద్ రావు పై బాధితురాలి ఫిర్యాదు మేరకు ఉట్నూరు పోలీస్ స్టేషన్లో క్రైమ్ నంబర్ 39/ 2020, ఐపిసి సెక్షన్ 49 8(ఎ), వరకట్న నిషేధ చట్టం సెక్షన్లు 3, 4 కింద కేసు నమోదు చేశారు. అప్పటి ఉ ట్నూరు ఎస్ఐ పి. సుబ్బారావు కేసు నమోదు చేసి స మగ్ర దర్యాప్తు నిర్వహించి న్యాయస్థానంలో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. కేసు విచా రణ సంద ర్భంగా నిందితుడిపై నేరం రుజువు అయ్యే లా కోర్టులో అవసర మైన సాక్ష్యాధారాలను పకడ్బందీగా ప్రవేశపెట్టడంలో ఉట్నూరు సీఐ ఎం. ప్రసాద్, స్పెషల్ ప బ్లిక్ ప్రాసిక్యూటర్ (అడిషనల్ పీపీ) షాహీన్ సుల్తానా కీలక పాత్ర పోషించారు. అదేవిధంగా కేసు విచారణను నిరంతరం పర్యవేక్షిస్తూ నిందితుడికి శిక్ష పడేలా కృషి చే సిన లైజన్ ఆఫీసర్ హెచ్‌సీ టి. రవీందర్ సింగ్, సీడీఓ సీహె చ్. నరేందర్‌ల సేవలను పోలీస్ అధికారులు అభి నందించారు. నేరం చేసిన వారికి చట్ట ప్రకారం శిక్ష పడేలా ప్రతి కేసులో సమర్థ వంతమైన దర్యాప్తు, పకడ్బందీ సాక్ష్యాధారాల సమర్పణకు పోలీస్ శాఖ ప్రాధాన్యత ఇస్తుందని నేరస్థునికి శిక్ష పడేలా కృషి చేసిన సి బ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యే కంగా అభినందించారు.

వియత్నాం విద్యా విధానా లపై అధ్యాయనం...జిల్లాలో అమలుకు ప్రణాళిక

వియత్నాం దేశంలో విద్యా విషయక కార్యక్రమాలను అధ్యయనం చేసిన జిల్లా బృందం

ఆదిలాబాద్ బ్యూరో, అక్టో బర్ 30,(ప్రజా జ్యోతి) జిల్లా నుంచి ముగ్గురు సభ్యులతో కూడిన బృందం వియత్నాం దేశంలో పర్యటించి అక్కడి విద్యావిధా నాలు, బోధనా పద్ధతులు, విద్యా అభివృద్ధి కార్యక్రమాలను అధ్యయనం చేసింది. ఈ పర్యటనలో జిల్లాకు చెందిన గడ్డం శశికళ, కట్ట సుజాత, మద్ది లక్ష్మణ్ పాల్గొన్నారు.పర్యటనలో భాగంగా వియత్నాంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సందర్శించి అక్కడ అమల వుతున్న విద్యా కార్యక్రమాలు, బోధనా విధానాలు, విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను క్షేత్రస్థాయిలో పరిశీలించా రు. అక్కడి విద్యారంగంలో అనుసరిస్తున్న అభి వృద్ధి కార్యక్రమాల ను ఆదిలాబాద్ జిల్లాలోనూ అమలు చేసేందుకు అనువైన అంశాలను గుర్తించి, భవి ష్యత్తులో చేపట్టాల్సిన కా ర్యాచరణపై ప్రణాళిక రూపొందించారు.ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షాను క్యాంపు కార్యాలయంలో కలిసి తమ విय త్నాం పర్యటన విశేషాలను వివరించారు. అక్కడ పరిశీలించిన విద్యా విధానాలు, జిల్లాలో అమలు చేయ డానికి రూపొందించిన ప్రణాళికను కలెక్టర్‌కు తెలియజే శారు.ఈ కార్యక్రమంలో విద్యాశా ఖ అధికారులు అశోక్, లక్ష్మణ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

యువత మత్తు బారిన పడి భవిష్యత్తును కోల్పోవద్దు

నష ముక్తి భరత్ అభయాన్ కార్యక్రమంలో వెల్లడి

ఖానాపూర్ అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి) యువత చెడు వ్యసనాల కు మత్తు పదార్థాల బారిన పడకుండా భవిష్యత్తును నాశనం చేసుకోకుండా ముక్తి పొందేందుకే నశముక్తి అభయాన్ కార్యక్రమం చేపట్టినట్లు నిర్మల్ జిల్లా సారంగాపూర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కే, శేఖర్ అన్నారు శుక్రవారం కళాశాలలో చేపట్టిన కార్యక్రమాల్లో వైద్యాధికారులతోపాటు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ధర్మ గడ్డ శ్రీనివాస్ తో పాటు పలువురు పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి పలువురు ప్రసంగిస్తూ గుట్కా గంజాయి మత్తు పదార్థాలు సేవించడంతోపాటు వాట్సాప్ ఇంస్టాగ్రామ్, ఫేస్బుక్లో వచ్చే సైబర్ నేరగాళ్ల ఉసులో పడి యువత వెనుక ముందు ఆలోచించకుండా ఆర్థికంగా సామాజికంగా నష్టాన్ని కలిగించుకున్నారని దీన్ని నివారించేందుకు అప్రమత్తంగా ఉండి విద్య పైనే మక్కువ పెంచుకొని ఉన్నతమైన స్థితికి పోయి తమ కుటుంబ పరిస్థితులకు అనుగుణంగా తల్లిదండ్రులు పేరు ప్రఖ్యాదులకు వారధిగా మెలగాలని కోరారు ఈజీమని కోసం అక్రమ సంపాదనలో భాగంగా మత్తు పదార్థాలతో పాటు వాట్సాప్ ఆన్లైన్ మోసాలను నమ్మశక్యంగా వినియోగించుకొని మోసం చేస్తున్న విధానాలను విద్యార్థులు అలవర్చుకున్న రోజే తమతోపాటు తమ కుటుంబాలను కాపాడుకోవాల్సిన పరిస్థితి నెలకొంటుందని అన్నారు దీన్ని గమనించి యువత అప్రమత్తంగా ఉండాలని కోరారు

వైభవంగా వెంకటేశ్వర స్వామి రథోత్సవం

హాజరైన ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 30, (ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ లోని శాస్త్రి మందిరం నుండి శ్రీ వెంకటే శ్వర స్వామి రథోత్సవం ను శుక్రవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. వేద పండి తుల మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు జరిపి స్వామివారి ఉత్సవ మూర్తిని రథంలో ఉంచి పుర వీధుల్లో ఊరేగించారు. పెద్ద సంఖ్యలో హాజరైన భక్తుల గోవిందా నామస్మరణ నడు మ రథోత్సవం కన్నులపండువగా సాగింది. ఎమ్మెల్యే పాయల్ శంకర్ కార్యక్రమ ముఖ్య అతిథిగా హాజరై రథయాత్రను ప్రారంభించా రు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజల సుఖ సంతోషాలతో ఉండాలని వేడు కున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జోగు శైలజా రవి, రవికాంత్ మనోజ్ జీవన్ తదితరులున్నారు.

సమస్యలను పరిష్కరించాలి

బోథ్, అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి) మోడల్ స్కూల్ రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని మొదటి రోజు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన మోడల్ స్కూల్ జూనియర్ కాలేజ్ బోథ్ అధ్యాపక బృందం.రాష్ట్ర వ్యాప్తంగా మోడల్ స్కూల్ లలో సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుక పోయినప్పటికీ సమస్యలను తీర్చకపోవడం వలన రాష్ట్ర వ్యాప్తంగా మోడల్ స్కూల్ అధ్యాపకులు నిరసన కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు.

గోలిమందు తిన్న ఎద్దు - పేలిన దవడ. విచారణ జరిపించాలి అంటున్న రైతులు

(ప్రజా జ్యోతి)ఖానాపూర్, అక్టోబర్ 30. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం మస్కాపూర్ గ్రామంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. అడవిలో మేతకు వెళ్లిన ఎద్దు గోలిమందు తినడంతో దాని దవడ పేలిపోయింది.గ్రామానికి చెందిన దెబ్బడి రాజేశ్వర్ కు చెందిన ఎద్దు శుక్రవారం సాయంత్రం అడవి ప్రాంతంలో మేత మేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. అడవి పందుల కోసం దుండగులు అమర్చిన నాటు బాంబుల ప్రమాదాన్ని నివారించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రకటనల్లో రైతులు కోరుతున్నారు అడవి పందుల కోసం వాడు ఇచ్చిన నాటుబాంబులు (గోలిమందు) ను ఎద్దు తినడంతో ఒక్కసారిగా పేలిపోయింది. దీంతో ఎద్దు దవడ భాగం పూర్తిగా తెగిపోయి తీవ్ర రక్తస్రావంతో విలవిలలాడింది.విషయం తెలుసుకున్న యజమాని వెంటనే పశువైద్యుడిని పిలిపించి చికిత్స చేయించారు. అయితే గాయం తీవ్రంగా ఉండటంతో ఎద్దు బతకడం కష్టమని డాక్టర్ తెలిపినట్లు బాధితుడు చెప్పాడు. అడవిలో ఇష్టానుసారంగా గోలిమందు పెడుతున్న దుండగులపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. వన్యప్రాణుల కోసం పెట్టే ఈ మందు మూగజీవాల ప్రాణాల మీదకు తెస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై శుక్రవారం ఖానాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయనున్నట్లు, అలాగే అటవీ శాఖ అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్తానని బాధితుడు దెబ్బడి రాజేశ్వర్ తెలిపారు

రైతులు యాసంగి పంటలు వేయొద్దన్న ముఖ్యమంత్రి ఆయనకి పదవి ఎందుకు?

రైతులకు నీళ్లివ్వని బీఆర్ ఎస్ కు గర్జించే అర్హత ఎక్కడిది?

చనఖా--కొరటా ప్రాజెక్టు వ్యయం పెంపులోభారీఅవినీతి

ఆదిలాబాద్ అభివృద్ధిని విస్మరించిన కాంగ్రెస్, బీఆర్ఎస్

సామాజిక న్యాయాన్ని మాటల్లో కాదు.. చేతల్లోచూపి స్తున్నాం

పాంచజన్య సంకల్ప సభలో కల్వకుంట్ల కవిత తీవ్ర విమర్శలు

ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబరు 30: (ప్రజా జ్యోతి) రైతులను పంటలు వేయ వద్దని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పదవిలో కొనసాగే అర్హత కోల్పోయారని, దేశంలో రైతులను పంటలు వేయవద్దని కోరిన ఏకైక ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రమేనని తెలంగాణ రక్షణ సేన అధినేత కల్వకుంట్ల కవిత విమర్శించారు. రైతులను పంటలు వేయవద్దన్న ముఖ్యమంత్రి ఆయన పదవిలో ఎందుకు కొనసాగుతు న్నారని ప్రశ్నించారు. రైతులకు సాగునీరు అందించడంలో విఫలమైన బీఆర్ఎస్ నాయకులు ఆదిలాబాద్‌లో రైతు గర్జన సభను ఏముఖం పెట్టుకొని నిర్వహిస్తు న్నారని ప్రశ్నించారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా ఇంద్ర వెల్లిలో నిర్వహించిన పాంచ జన్య సంకల్ప సభలో ఆమె ప్రసంగించారు. కాంగ్రెస్, బీ ఆర్ ఎస్, బీజేపీ పాలకులు ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ధ్వజమెత్తారు. సహజ సంపదలు, అడవులు, నదులు ఉన్నప్పటికీ జిల్లా ప్రజలు పేదరికంలో మగ్గిపోవడానికి పాలకుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. ఆదిలాబాద్ జిల్లా ప్రజల ఆశీర్వాదం, ఆదివాసీల దీవెనలు పొందేందుకే తాము ఇక్కడి కి వచ్చామని పేర్కొన్నారు. ఆదివాసీల త్యాగాలను విస్మరించిన పాలకులు విప్లవ పోరాటాలకు వేదికైన ఇంద్ర వెల్లి పుణ్యభూమికి పాదా భివందనం చేస్తున్నట్లు కవిత తెలిపారు. స్వాతంత్ర్య పోరాట యోధులు రాంజీ గోండు, వన్నెల ఎల్లన్న, వె డమ రాము, కొమురం భీ మ్, సిడాం శంబు, కొమురం సూరు వంటి మహనీయుల త్యాగాలను స్మరించుకున్నారు. తమ హక్కుల కోసం పోరాడిన ఆదివాసీలపై గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం

కాల్పులు జరిపిందని ఆరోపించారు. ఇంద్రవెల్లి అమర వీ రుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున అందిస్తామ ని హామీ ఇచ్చిన ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అధి కారంలోకి వచ్చాక రూ.5 ల క్షలతో సరిపెట్టారని విమ ర్శించారు. ఆదివాసీల త్యాగాలను గుర్తించడంలో ప్రభు త్వాలు విఫలమయ్యాయని మండిపడ్డారు. ఆదివాసీల పోరాట స్ఫూర్తితో ప్రజల సమస్యల పరిష్కారానికి ఉ ద్యమిస్తామని స్పష్టం చేశారు. సాగునీటి ప్రాజెక్టులపై నిర్లక్ష్యమెందుకు? ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేయడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు విఫలమయ్యాయని కవిత ఆరోపించారు. గోదావరి, ప్రాణహిత వంటి నదులు ఉన్నప్పటికీ రైతులకు సాగునీరు అందని పరిస్థితి నెలకొందన్నారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును పూర్తి చేసి ఉంటే రెండున్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందే దని పేర్కొన్నారు. పన్నెండేళ్లుగా ప్రాజెక్టు పేరుతో ప్రజలకు హామీలు ఇస్తున్నారే తప్ప నిర్మాణం చేపట్టడం లేదని విమర్శించారు. కాగజ్ నగర్ ప్రాంతంలో లక్షా ఐదువేల ఎకరాలకు సాగునీరు అందాల్సి ఉండగా కేవలం ఆరు వేల ఎకరాలకే పరిమి తమైందని తెలిపారు. కేపీ రావు, జగన్నాథ ప్రాజెక్టులు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తుమ్మిడిహెట్టి నిర్మా ణానికి సంబంధించి మహా రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరపడంలో ఆలస్యం ఎందుకని ప్రశ్నించారు.

ప్రాజెక్టు ను 152 మీటర్ల ఎత్తుతో నిర్మించి, ఒప్పందం ప్రకారం 148 మీటర్ల వద్ద నీటిని ని ల్వ చేయాలని సూచించా రు. రైతులను పంటలు వే యొద్దంటే ఎలా బతకాలి? వ్యవసాయంపైనే ఆధార పడి జీవిస్తున్న రైతులను పంటలు వేయవద్దని చెప్ప డం ఎంతవరకు సమంజ సమని కవిత ప్రశ్నించారు. కరవు పరిస్థితులు ఏర్పడ తాయని ముందుగానే తెలి సినా ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. రైతులకు సాగు నీరు, విద్యుత్తు, యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. వ్యవసాయం తప్ప మరో జీవనాధారం లేని రైతులు పంటలు వేయక పోతే కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ప్రశ్నించారు. రైతులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం బాధ్యతల నుంచి తప్పించుకుంటోందని విమర్శించారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధికి తమ పార్టీ ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తుందని వెల్లడించారు. చనఖా, కొ రాటా వ్యయం పెంపుపై సమాధానం చెప్పాలి, చన ఖా--కొరటా ప్రాజెక్టు నిర్మాణ అంచనా వ్యయాన్ని రూ.36 8 కోట్ల నుంచి రూ.2,100 కోట్లకు పెంచడంపై కవిత తీ వ్ర ఆరోపణలు చేశారు. ని ర్మాణ సామగ్రి ధరలు పెరిగి నప్పటికీ ప్రాజెక్టు వ్యయం ఇంత భారీగా పెరగడం వె నుక కారణాలేమిటని ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో భారీ అవినీతి జరిగిందని ఆరోపిస్తూ మాజీ మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, జోగు రామన్నలను నిలద...

కాంట్రాక్ట్ కార్మికులకు నెలకు రూ26 వేల కనీస వేతనం అమలు చేయాలి

ఏఐటీయూసీ తెలంగాణ మె డికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిర్ర దేవేందర్ డిమాండ్

ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 30,(ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు నెలకు కనీసం 26 వేల వేతనం అమలు చేయాలని ఏఐటీ యూసీ తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్‌యూని యన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిర్ర దేవేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఏఐటీయూసీ తెలంగాణ మెడికల్ కాంట్రా క్ట్ వర్కర్స్ యూనియన్ జి ల్లా అధ్యక్షులు నల్ల శివన్న ఆధ్వర్యంలో సూపర్ స్పెషా లిటీ ఆసుపత్రిలోని ఓపి హ లులో శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్స్ తదితర విభాగాలకు చెందిన కార్మికులు ఏఐటీయూసీ యూనియన్‌లో చేరారు. ఏఐటియుసి కార్మిక పోరాటాలకు ఆకర్షితులై యూ నియన్‌లో చేరిన కార్మికులకు సిర్ర దేవేందర్ కండు వాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సిర్ర దేవేందర్ మాట్లాడుతూ, రిమ్స్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్స్ తదితర విభాగాల కాంట్రాక్ట్ కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. రోజురోజుకూ పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కార్మికులకు నెలకు కనీసం26 వేల వేతనం చెల్లించేలా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. తక్కువ వేతనాలతో పనిచేస్తున్న కార్మికులు తమ కుటుంబాలను పోషిం చుకోవడానికి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. తా త్కా లిక టెండర్ల ద్వారా విధులు నిర్వహిస్తున్న మహాలక్ష్మి మాన్ పవర్ ఏజెన్సీకి చెందిన కొందరు సూపర్‌వైజర్లు కార్మికులను వివిధ రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. విధులకు రెండు, మూడు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన కార్మికులకు కూడా హాజరులో గైర్హాజరు (ఆబ్సెంట్) వేస్తు న్నారని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. కార్మికులతో గౌరవప్రదంగా వ్యవహరిం చాలని, వారి పట్ల వివక్ష చూపకుండా విధులు నిర్వహించుకు నేందుకు ప్రశాంతమైన వాతావరణం కల్పించాలని ఏజెన్సీ యాజమా న్యాన్ని కోరారు. సూపర్‌వైజర్ల తీరుపై యాజ మాన్యం వెంటనే స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే ఏఐటీయూ సీయూనియన్

ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని సిర్ర దేవేందర్ హెచ్చరించారు

యూనియన్‌లో చేరిన కార్మి కులు

సాయి కిరణ్, మహేష్, కిషోర్, అరుణ్, శశివర్ధన్, గజానంద్, ఆరిఫ్ పాషా, సచిన్, సంజయ్ తదితరులు ఈ యూనియన్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో యూని యన్ జిల్లా నాయకులు ఎం డి. ఖాసీం, ఇర్ఫాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

కోల్ మైన్ పెన్షనర్లు నవంబర్ 1 నుంచి 30లోపు లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలి

పెన్షన్ నిలిచిపోకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

అఖిల భారతీయ కోల్ మైన్స్ పెన్షనర్స్ మహాసంఘ్ అధ్యక్షుడు పులి రాజారెడ్డి

మంచిర్యాల, 30, అక్టోబర్ (ప్రజాజ్యోతి): కేంద్ర బొగ్గు గనుల్లో పనిచేసి పదవీ విరమణ పొంది పెన్షన్ పొందుతున్న కోల్ మైన్ పెన్షనర్లు 2026 నవంబర్ 1వ తేదీ నుంచి 30వ తేదీలోపు తప్పనిసరిగా లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలని అఖిల భారతీయ కోల్ మైన్స్ పెన్షనర్స్ మహాసంఘ్ అధ్యక్షుడు పులి రాజారెడ్డి కోరారు. నిర్ణీత గడువు లోగా లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించని పక్షంలో పెన్షన్ నిలిచిపోయే అవకాశం ఉన్నందున పెన్షనర్లందరూ ముందస్తుగా అప్రమత్తమై సకాలంలో ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. లైఫ్ సర్టిఫికెట్ల సమర్పణకు ప్రధానంగా మూడు విధానాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మొదటిది డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ విధానమని, స్మార్ట్‌ఫోన్ ద్వారా ఫేస్ ఆథెంటికేషన్ సదుపాయాన్ని ఉపయోగించి ఆధార్ నంబర్, అవసరమైన పెన్షన్ వివరాలతో డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ సమర్పించవచ్చని పేర్కొన్నారు. రెండోది బయోమెట్రిక్ విధానమని, ముఖ గుర్తింపు సదుపాయం అందుబాటులో లేని వారు వేలిముద్ర ద్వారా అధికారిక బయోమెట్రిక్ కేంద్రాల్లో ధ్రువీకరణ చేయించుకుని సర్టిఫికెట్ సమర్పించవచ్చని వివరించారు. మూడోది భౌతిక విధానమని, డిజిటల్ లేదా బయోమెట్రిక్ పద్ధతులను వినియోగించలేని వారు కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (సీఎంపీఎఫ్ఓ) కార్యాలయం లేదా సంబంధిత అధికారుల సూచనల మేరకు నిర్ణీత ఫారాన్ని పొంది, వివరాలు నమోదు చేసి సంతకంతో సమర్పించవచ్చని తెలిపారు. అదేవిధంగా అనారోగ్యం, వృద్ధాప్యం లేదా ఇతర కారణాలతో ఇంటి నుంచి బయటకు వెళ్లలేని పెన్షనర్లకు కూడా లైఫ్ సర్టిఫికెట్ సమర్పించే అవకాశం ఉందని, ఇందుకోసం సంబంధిత బ్యాంకు, పోస్టాఫీసు లేదా అధికారిక సేవా కేంద్రాలను సంప్రదించి ఇంటి వద్దే సేవలు పొందేందుకు అవసరమైన ఏర్పాట్ల గురించి తెలుసుకోవాలని సూచించారు. విదేశాల్లో నివసిస్తున్న పెన్షనర్లు సైతం తమకు వర్తించే అధికారిక నిబంధనల ప్రకారం లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించవచ్చన్నారు. లైఫ్ సర్టిఫికెట్ సమర్పణలో ఏవైనా సాంకేతిక లేదా ఇతర ఇబ్బందులు ఎదురైతే అఖిల భారతీయ కోల్ మైన్స్ పెన్షనర్స్ మహాసంఘ్ ప్రతినిధులను సంప్రదించాలని పులి రాజారెడ్డి కోరారు. పెన్షనర్లందరూ నవంబర్ నెలలోనే ఈ ప్రక్రియను పూర్తి చేసుకుని, తమ పెన్షన్ నిరంతరాయంగా అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పెండింగ్ ఫైళ్లపై అదనపు కలెక్టర్ కొరడా!

నస్పూర్ అక్టోబర్ 30(ప్రజాజ్యోతి) ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని,ప్రజల నుంచి అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించా లని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వడాల రాములు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైళ్లు పేరుకుపోకుండా పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. శుక్రవారం నస్పూర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్,వివిధ రెవెన్యూ విభాగాలకు సంబంధించిన పనుల పురోగతిని అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జి.ఓ.నంబర్ 76,59,ఎస్.ఐ.ఆర్. ప్రక్రియ,భూ భారతి కింద పెండింగ్‌లో ఉన్న ఫైళ్లు,మీ-సేవ ద్వారా జారీ చేయాల్సిన వివిధ ధ్రువపత్రాల దరఖాస్తుల పరిష్కార స్థితిపై ఆరా తీశారు. ప్రత్యేకంగా ఎస్.ఐ.ఆర్.ప్రక్రియను వేగవంతం చేసి నిర్దేశించిన కాలపరిమితిలో పూర్తి చేయాలని సూచించారు. భూభారతి,ప్రభుత్వ ఉత్తర్వులకు సంబంధించిన ఫైళ్లను,మీ-సేవ ద్వారా అందిన ధ్రువపత్రాల దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పదేపదే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని, పారదర్శకంగా, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు.పెండింగ్ ఫైళ్లపై ప్రతిరోజూ సమీక్ష నిర్వహిస్తూ,వాటి పరిష్కారంలో సాధించిన పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.ప్రజలకు సకాలంలో ప్రభుత్వ సేవలు అందించడం అధికారుల ప్రాథమిక బాధ్యత అని పేర్కొంటూ,దరఖాస్తుల పరిష్కారంలో జాప్యానికి తావులేకుండా పనిచేయాలని అదనపు కలెక్టర్ వడాల రాములు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ తహసీల్దార్ సంతోష్,నాయబ్ తహసీల్దార్ హరిత తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ ఛలో ఢిల్లీ

రాంలీలా మైదానంలో నవంబర్ 1న భారీ బహిరంగ సభ

మంచిర్యాల నుంచి భారీగా తరలి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

మంచిర్యాల, 30, అక్టోబర్ (ప్రజాజ్యోతి): ఏఐసీసీ, పీసీసీ పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా నవంబర్ 1వ తేదీన ఢిల్లీలోని రాంలీలా మైదానంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు మంచిర్యాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు. మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఛలో ఢిల్లీ కార్యక్రమంలో పాల్గొనేందుకు పయనమయ్యారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిర్వహించనున్న ఈ బహిరంగ సభలో పాల్గొనేందుకు మంచిర్యాల నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు.

శ్రీరాంపూర్ సివిల్ డిపార్ట్‌మెంట్‌లో ఫిట్ కమిటీ ఎన్నిక

కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలి

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఏరియా ఉపాధ్యక్షులు బండి రమేష్

మంచిర్యాల, 30, అక్టోబర్ (ప్రజాజ్యోతి): మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని సివిల్ డిపార్ట్‌మెంట్‌లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏరియా ఉపాధ్యక్షులు బండి రమేష్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సివిల్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై చర్చించారు. అనంతరం నూతన ఫిట్ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో ఫిట్ సెక్రటరీగా పంప్ ఆపరేటర్ గజ్జి కుమార్‌ను, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలుగా ఎం. నరసింహారావు, చాంద్ పాషాలను ఎన్నుకున్నారు. అదేవిధంగా ఎనిమిది మంది సభ్యులను షిఫ్ట్ సెక్రటరీలుగా, ఇద్దరు సభ్యులను ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా, మరో ఎనిమిది మందిని ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ ఎన్నికకు సహకరించిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డికి నూతన కమిటీ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నూతన కమిటీ సభ్యులను అభినందించారు. సివిల్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న కార్మికుల హక్కులు, సంక్షేమం, ఆర్థిక ప్రయోజనాల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడాలని, కార్మికులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొలిపాక సమ్మయ్య, కానుగంటి చంద్రయ్య, ప్యాగా మల్లేష్, అమరేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు, కార్మికోద్యమ నేత, మాజీ పార్లమెంటు సభ్యుడు గురుదాస్ దాస్‌గుప్తా గురుదాస్

దాస్‌గుప్తా వర్ధంతి (2019 అక్టోబరు 31న మరణం) సందర్భంగా...
ప్రత్యేక స్టోరీ...." ప్రజాజ్యోతి " లో ....
ప్రభుత్వ రంగ పరిరక్షణకు జీవితాంతం పోరాటం చేసిన ధీరుడు ...
కార్మిక హక్కుల కోసం అలుపెరుగని ఉద్యమం చేసిన నాయకుడు
పార్లమెంటు నుంచి సింగరేణి బొగ్గు గనుల వరకు కార్మికుల పక్షాన నిలిచిన గురుదాస్ దాస్‌గుప్తా
శ్రీరాంపూర్‌తో ప్రత్యేక అనుబంధం.. కార్మికోద్యమ చరిత్రలో చెరగని ముద్ర

మంచిర్యాల, 30, అక్టోబర్ (ప్రజాజ్యోతి): ప్రభుత్వ రంగ పరిశ్రమల పరిరక్షణ, కార్మికుల హక్కుల సాధన, ప్రజా సంపద సంరక్షణ కోసం జీవితాంతం పోరాడిన ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు, కార్మికోద్యమ నేత, మాజీ పార్లమెంటు సభ్యుడు గురుదాస్ దాస్‌గుప్తా భారత కార్మికోద్యమ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. కార్మికుల సమస్యలపై వీధి పోరాటాల నుంచి పార్లమెంటు వేదిక వరకు తన గళాన్ని వినిపించిన ఆయన, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడారు. ముఖ్యంగా సింగరేణి బొగ్గు గనుల ప్రాంతమైన శ్రీరాంపూర్‌తో ఆయనకు ఉన్న అనుబంధం స్థానిక కార్మికోద్యమ చరిత్రలోనూ గుర్తుండిపోయే అంశంగా నిలిచింది.

విద్యార్థి ఉద్యమాలతో రాజకీయ ప్రస్థానం ప్రారంభం

గురుదాస్ దాస్‌గుప్తా 1936 నవంబరు 3న అప్పటి అవిభక్త భారతదేశంలోని బెంగాల్ ప్రాంతం, ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో ఉన్న బరిసాల్‌లో నిహార్ దేవి, దుర్గా ప్రసన్న దాస్‌గుప్తా దంపతులకు జన్మించారు. 1965 జూన్ 18న జయశ్రీ దాస్‌గుప్తాను వివాహం చేసుకున్నారు. విద్యార్థి దశ నుంచే సామాజిక సమస్యలు, ప్రజా ఉద్యమాల పట్ల ఆసక్తి పెంచుకున్న ఆయన విద్యార్థి సంఘాల ద్వారా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. 1957లో కోల్‌కతాలోని అశుతోష్ కళాశాల విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 1958 నుంచి 1960 వరకు అవిభక్త బెంగాల్ ప్రాంతీయ విద్యార్థి సమాఖ్యకు అధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. విద్యార్థి ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నందుకు 1965లో భారత రక్షణ నిబంధనల కింద నిర్బంధానికి గురయ్యారు. 1950, 1960 దశకాల్లో పలు సందర్భాల్లో అజ్ఞాతంలో ఉండాల్సి వచ్చినప్పటికీ ప్రజా ఉద్యమాలకు దూరం కాలేదు. 1967 నుంచి 1977 వరకు అఖిల భారత యువజన సమాఖ్య పశ్చిమ బెంగాల్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 1968, 1970, 1973 సంవత్సరాల్లో పశ్చిమ బెంగాల్ యువజన ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన సన్నాహక కమిటీల్లో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. 1970లో బుడాపెస్ట్‌లో జరిగిన అంతర్జాతీయ యువజన మహాసభకు భారత ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించారు.

కార్మికోద్యమంలో కీలక పాత్ర

1964లో భారత కమ్యూనిస్టు పార్టీలో చేరిన గురుదాస్ దాస్‌గుప్తా పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రజా సమస్యలపై పనిచేశారు. 1970వ దశకం నుంచి కార్మిక సంఘాల కార్యకలాపాల్లో పూర్తిస్థాయిలో నిమగ్నమయ్యారు. అఖిల భారత కార్మిక సంఘాల కాంగ్రెస్ (ఏఐటీయూసీ)లో కీలక బాధ్యతలు చేపట్టి కార్మికుల సమస్యలను జాతీయ స్థాయికి తీసుకెళ్లారు. దాదాపు పదిహేడేళ్లపాటు ఏఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షుడిగా కూడా బాధ్యతలు నిర్వహించారు. కార్మికులు, వ్యవసాయ కూలీలు, పేద ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడారు. 2004లో భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యదర్శివర్గ సభ్యుడిగా ఎన్నికయ్యారు. కార్మిక సంఘాల నిర్మాణం, కార్మికుల సమస్యల పరిష్కారం, మెరుగైన వేతన ఒప్పందాల సాధన, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత వంటి అంశాలకు ఆయన అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు.

పార్లమెంటులో ప్రజా సమస్యలపై గళం

గురుదాస్ దాస్‌గుప్తా సుమారు పాతికేళ్లపాటు పార్లమెంటు సభ్యుడిగా దేశ ప్రజలకు సేవలందించారు. 1985, 1988, 1994 సంవత్సరాల్లో రాజ్యసభకు ఎన్నికయ్యారు. 2004లో పశ్చిమ బెంగాల్‌లోని పాంస్కురా నియోజకవర్గం నుంచి 14వ లోక్‌సభకు ఎన్నికయ్యారు. 2009లో ఘటాల్ నియోజకవర్గం నుంచి 15వ లోక్‌సభకు ఎన్నికై ప్రజా సమస్యలపై తన గళాన్ని వినిపించారు. పార్లమెంటులో ప్రభుత్వ విధానాలను నిశితంగా పరిశీలిస్తూ ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమైన నిర్ణయాలను ప్రశ్నించారు. హర్షద్ మెహతా ఆర్థిక కుంభకోణం, 2జీ స్పెక్ట్రమ్ కేటాయింపుల వివాదం వంటి అంశాలకు సంబంధించిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ విచారణల్లో పాల్గొన్నారు. ఆర్థిక అవకతవకలు, ప్రజాధన దుర్వినియోగం వంటి అంశాలపై ప్రశ్నలు లేవనెత్తారు. విదేశాల్లో దాచిన నల్లధనాన్ని దేశానికి తిరిగి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మద్దతు

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అంశం పార్లమెంటులో చర్చకు వచ్చిన సమయంలో తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షలకు మద్దతుగా మాట్లాడిన నాయకుల్లో గురుదాస్ దాస్‌గుప్తా కూడా ఉన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను పార్లమెంటు వేదికగా ప్రస్తావించడం ద్వారా రాష్ట్ర ఉద్యమంతోనూ ఆయనకు అనుబంధం ఏర్పడింది. తెలంగాణ కార్మికోద్యమంతోనూ ఆయనకు ప్రత్యేక సంబంధం ఉంది. అఖిల భారత కార్మిక సంఘాల కాంగ్రెస్ రాష్ట్ర మహాసభలకు హాజరయ్యేందుకు పలుమార్లు హైదరాబాద్‌ను సందర్శించారు. కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలతో సమావేశమై కార్మిక సమస్యలు, ప్రభుత్వ రంగ సంస్థల భవిష్యత్తు, కార్మికుల హక్కులపై తన అభిప్రాయాలను పంచుకున్నారు.

మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ తోను విడదీయరాని అనుబంధం

సింగరేణి కార్మికోద్యమంతో గురుదాస్ దాస్‌గుప్తాకు ఉన్న అనుబంధం ప్రత్యేకంగా ప్రస్తావించాల్సిన అంశం. 2010 ఏప్రిల్ 4న సింగరేణి బొగ్గు గనుల ప్రాంతంలోని శ్రీరాంపూర్ ఏరియాను సందర్శించిన ఆయన, కార్మిక సంఘం కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం 2012 ఏప్రిల్ 29న అదే కార్యాలయ ప్రారంభోత్సవానికి హాజరై కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ రెండు పర్యటనలు శ్రీరాంపూర్ కార్మిక సంఘాల చరిత్రలో గుర్తుండిపోయే సందర్భాలుగా నిలిచాయి. బొగ్గు గనుల్లో పనిచేసే కార్మికుల శ్రమ, వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలు, కార్మిక సంక్షేమం, ఉద్యోగ భద్రత వంటి అంశాలపై ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపేవారు. సింగరేణి వంటి ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడం కార్మికులకే కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా ఎంతో అవసరమని ఆయన తన ప్రసంగాలు, ఉద్యమాల ద్వారా స్పష్టం చేశారు. శ్రీరాంపూర్ పర్యటనల సందర్భంగా కార్మికులతో ఆయనకు ఏర్పడిన అనుబంధం నేటికీ కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తల జ్ఞాపకాల్లో నిలిచిపోయింది

ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరంతర పోరాటం

ప్రభుత్వ రంగ పరిశ్రమలు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలాంటివని గురుదాస్ దాస్‌గుప్తా విశ్వసించేవారు. బొగ్గు, ఉక్కు, విద్యుత్, బీమా, రక్షణ వంటి కీలక రంగాల్లో ప్రభుత్వ రంగ సంస్థలు ప్రజా ప్రయోజనాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని భావించేవారు. ఈ సంస్థలను ప్రైవేటీకరించడం వల్ల కార్మికుల ఉద్యోగ భద్రత, వేతనాలు, సామాజిక భద్రత దెబ్బతినే ప్రమాదం ఉందని హెచ్చరించేవారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, పెట్టుబడుల ఉపసంహరణ, కార్మిక చట్టాల్లో మార్పులు వంటి అంశాలపై కార్మిక సంఘాల వేదికలతో పాటు పార్లమెంటులోనూ తన అభ్యంతరాలను బలంగా వినిపించారు. ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం వివిధ రాజకీయ భావజాలాలకు చెందిన కార్మిక సంఘాలను ఒకే వేదికపైకి తీసుకురావడంలోనూ కీలక పాత్ర పోషించారు. బ్యాంకింగ్, బీమా, రక్షణ రంగాల్లో పనిచేసే ఉద్యోగుల సమస్యలపైనా ప్రత్యేకంగా దృష్టి సారించారు. కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాలను ప్రశ్నించేవారు. దేశ సంపద కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతం కాకుండా ప్రజల సంక్షేమానికి ఉపయోగపడాలన్నది ఆయన రాజకీయ, సామాజిక దృక్పథంలో ప్రధాన అంశంగా ఉండేది.

నిరాడంబర జీవితం.. నిబద్ధతతో కూడిన నాయకత్వం

జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన నాయకుడైనా గురుదాస్ దాస్‌గుప్తా నిరాడంబర జీవనానికే ప్రాధాన్యత ఇచ్చారు. సాధారణ దుస్తులు ధరించడం, ఆర్భాటాలకు దూరంగా ఉండటం, ప్రజల సమస్యలపై దృష్టి కేంద్రీకరించడం ఆయన జీవనశైలిలో భాగం. భారత కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో ఉన్నత పదవులు చేపట్టే అవకాశాలు వచ్చినప్పటికీ కార్మిక వర్గ ప్రతినిధిగా పనిచేయడానికే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారని ఆయన సహచరులు గుర్తుచేసుకుంటారు. 2015లో పార్టీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శిగా కూడా బాధ్యతలు చేపట్టారు. క్రికెట్ ఆటపై ఆసక్తి కలిగిన ఆయన వ్యక్తిగత జీవితంలోనూ నిరాడంబరతను పాటించారు.

ఏఐటీయూసీ ఆవిర్భావ దినాననే తుదిశ్వాస

చివరి దశలో ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో బాధపడిన గురుదాస్ దాస్‌గుప్తా 2019 అక్టోబరు 31న కోల్‌కతాలోని తన నివాసంలో కన్నుమూశారు. అప్పటికి ఆయన వయస్సు 82 సంవత్సరాలు. భారతదేశంలో తొలి జాతీయ కార్మిక సంఘంగా గుర్తింపు పొందిన అఖిల భారత కార్మిక సంఘాల కాంగ్రెస్ (ఏఐటీయూసీ) 1920 అక్టోబరు 31న ఆవిర్భవించింది. అదే రోజున ఆయన మరణించడం కార్మికోద్యమ చరిత్రలో ఒక విషాద యాదృచ్ఛికంగా నిలిచిపోయింది.

ఆశయాలే వారసత్వం.. పోరాటాలే స్ఫూర్తి

గురుదాస్ దాస్‌గుప్తా మరణంతో భారత కార్మికోద్యమం ఒక ప్రముఖ నాయకుడిని కోల్పోయినప్పటికీ, ఆయన సాగించిన పోరాటాలు, పార్లమెంటులో వినిపించిన ప్రజా గళం, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని కార్మిక సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా సింగరేణి వంటి ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులు ఆయన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు. కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత, మెరుగైన వేతనాలు, పెన్షన్, వైద్య సదుపాయాలు, ప్రభుత్వ రంగ సంస్థల మనుగడ కోసం నేటికీ పోరాటాలు కొనసాగుతున్న నేపథ్యంలో గురుదాస్ దాస్‌గుప్తా ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్మిక నాయకులు, కార్మిక సంఘాలపై ఉందని ఆళవందార్ వేణు మాధవ్ పేర్కొన్నారు. పదవుల కోసం కాకుండా ప్రజల కోసం, వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా కార్మిక వర్గ హక్కుల కోసం జీవితాన్ని అంకితం చేసిన ఆయన సేవలు భారత కార్మికోద్యమ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని కార్మిక నేత ,విశ్లేషకులు, సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, ఆళవందార్ వేణు మాధవ్ తెలిపారు.

సింగరేణి ఐఎన్‌టీయూసీ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పీతాంబరరావు పదవీ విరమణ

సింగరేణి బీసీ, ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

మంచిర్యాల, 30, అక్టోబర్ (ప్రజాజ్యోతి): సింగరేణి ఐఎన్‌టీయూసీ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పీతాంబరరావు పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా సింగరేణి కాలరీస్ బీసీ, ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ, అసోసియేషన్ అభివృద్ధి, బలోపేతం కోసం పీతాంబరరావు అందించిన సహాయ సహకారాలు మరువలేనివని కొనియాడారు. అసోసియేషన్‌లో ఒక భాగస్వామిగా ఉంటూ తన వంతు పూర్తి సహకారం అందించినందుకు అసోసియేషన్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పదవీ విరమణ అనంతరం ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో జీవించాలని భగవంతుడిని ప్రార్థించారు. భవిష్యత్తులో కూడా అసోసియేషన్ అభివృద్ధికి తన సహాయ సహకారాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వీ.వీ. రావు, జనరల్ సెక్రటరీ నల్లపూరి రమేష్, జాయింట్ సెక్రటరీ కె.వి. ప్రకాష్, సెంట్రల్ కమిటీ మహిళా కార్యదర్శి శ్రీమతి లలిత, బ్రాంచ్ కమిటీ నాయకులు, మెయిన్ వర్క్‌షాప్ నాయకులు వేమన చారి, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

టీఎన్జీవో సభ్యత్వ నమోదుకు విశేష స్పందన

చెన్నూర్ యూనిట్‌లో 105 మంది నాన్ గెజిటెడ్ ఉద్యోగుల చేరిక

మంచిర్యాల, 30,అక్టోబర్ (ప్రజాజ్యోతి): టీఎన్జీవో సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం మంచిర్యాల జిల్లాలో నిరంతరాయంగా కొనసాగుతోంది. టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో చెన్నూర్ యూనిట్ పరిధిలోని చెన్నూర్, కోటపల్లి, భీమారం మండలాల్లో వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న సుమారు 105 మంది నాన్ గెజిటెడ్ ఉద్యోగులు సంఘంలో సభ్యత్వం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టీఎన్జీవో సంఘం ఎల్లవేళలా కృషి చేస్తుందని తెలిపారు. ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సంఘం నిరంతరం పనిచేస్తోందన్నారు. మంచిర్యాల జిల్లాలో మిగిలిన యూనిట్లలో కూడా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేసి రాష్ట్రంలోనే మంచిర్యాల జిల్లాను మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్రానికే ఆదర్శంగా మంచిర్యాల జిల్లా టీఎన్జీవో సంఘం నిలవాలన్నదే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి బొడ్డు శ్రావణ్ కుమార్, చెన్నూర్ యూనిట్ కార్యదర్శి మల్యాల వేణుగోపాల్‌తో పాటు రెవెన్యూ, పంచాయతీరాజ్, వ్యవసాయ, అటవీ, ఇరిగేషన్, ఐసీడీఎస్ తదితర శాఖలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

రైతులకు పెట్టుబడి సాయంగా రూ.18,680 కోట్లు విడుదల

కిసాన్ సమ్మాన్ నిధి 24వ విడత విడుదల చేసిన ప్రధాని మోదీ

రైతుల తరపున కృతజ్ఞతలు

బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్

మంచిర్యాల, 30,అక్టోబర్ (ప్రజాజ్యోతి):ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం 24వ విడత నిధులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం ఉదయం గుజరాత్ రాష్ట్రంలోని బిల్లి పట్టణం నుంచి విడుదల చేశారని బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ తెలిపారు. 2019 ఫిబ్రవరి 24న ప్రారంభమైన ఈ పథకం ద్వారా దేశవ్యాప్తంగా రైతులకు నిరంతరాయంగా పెట్టుబడి సాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ విడతలో దేశవ్యాప్తంగా 9.34 కోట్ల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.18,680 కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం జమ చేసిందని వెల్లడించారు. ఇప్పటివరకు కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద కేంద్ర ప్రభుత్వం మొత్తం రూ.4.65 లక్షల కోట్ల నిధులను రైతులకు అందించినట్లు తెలిపారు. రైతులకు సకాలంలో పెట్టుబడి సాయం అందిస్తూ వ్యవసాయ రంగానికి అండగా నిలుస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి మంచిర్యాల జిల్లా రైతుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ వివరించారు.

క్రీడల్లో రాణించి జిల్లాకు పేరు తీసుకురావాలి

విద్యార్థులకు క్రీడా కిట్లు పంపిణీ చేసిన కలెక్టర్ హరిత

ఆసిఫాబాద్, అక్టోబర్ 30 ప్రజా జ్యోతి గిరిజన క్రీడా పాఠశాల విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ చాటి జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ కె.హరిత ఆకాంక్షించారు. శుక్రవారం ఆసిఫాబాద్‌లోని గిరిజన క్రీడా పాఠశాలలో విద్యార్థులకు కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల ద్వారా ఉచితంగా క్రీడా కిట్లను పంపిణీ చేశారు. రవి ఫుడ్స్, చీప్ టు గ్రిడ్, 3ఎఫ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ సంస్థల సహకారంతో ఈ కిట్లను అందజేశారు. ఒక్కో కిట్‌లో ట్రాక్ సూట్, క్రీడా పాదరక్షలు, టీషర్ట్, షార్ట్స్ ఉన్నాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల క్రీడా ప్రగతికి జిల్లా యంత్రాంగంతో పాటు వివిధ సంస్థల సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. తమకు లభిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని క్రీడల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. క్రీడలతో పాటు చదువులోనూ రాణిస్తూ భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జె.అంబాజీ, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట్నాక విజయ్ కుమార్, డీఎస్ఓ షేకు, యంగ్ ఇండియా నోడల్ అధికారి మీనా రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లింబారావు, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి రామ్మోహన్, కోచ్‌లు విద్యాసాగర్, అరవింద్, తిరుమల్ గుండం లక్ష్మణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో రక్తదానం గర్వకారణం

సమాజ సేవలో యువ సర్పంచులం ముందుంటాం: షెట్పల్లి సర్పంచ్ మంత్రి గోపీకృష్ణ

చెన్నూరు నియోజక వర్గం, అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి): పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొనడం, రక్తదాన కార్యక్రమంలో భాగస్వాములు కావడం గర్వకారణమని షెట్పల్లి సర్పంచ్ మంత్రి గోపీకృష్ణ అన్నారు. సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాల్లో యువ సర్పంచులందరం ముందుండి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావడం సంతోషంగా ఉందన్నారు. సమాజానికి మేలు చేసే కార్యక్రమాలను నిర్వహించినప్పుడు యువ సర్పంచులుగా బాధ్యతతో ముందుకు వచ్చి సహకరిస్తామని పేర్కొన్నారు. షెట్పల్లి గ్రామం నుంచి తాను స్వయంగా రక్తదానం చేయడంతో పాటు గ్రామ యువకులు కూడా స్వచ్ఛందంగా రక్తదానంలో పాల్గొనడం అభినందనీయమన్నారు. రక్తదానం ద్వారా ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడేందుకు అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ భాస్కర్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, సీఐ కృష్ణ, కోటపల్లి ఎస్ఐ రాజశేఖర్, నీల్వాయి ఎస్ఐ నాగరాజు, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మంచిర్యాల ప్రతినిధి మహేందర్, కోటపల్లి మండల ఎంఆర్ఓ రాఘవేందర్, పోలీస్ శాఖ అధికారులు, సర్పంచులు, మండల నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

సొంతింటి కల, మెడికల్ బోర్డు, ఉద్యోగాల హామీలు ఏమయ్యాయి?

12వ వేతన ఒప్పంద కమిటీపై స్పందించకుంటే ఆందోళనలకు సిద్ధం

కార్మికుల పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి

మంచిర్యాల, 30,అక్టోబర్ (ప్రజాజ్యోతి): సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీల అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని, సొంతింటి కల, మెడికల్ బోర్డు, ఉద్యోగాల భర్తీ, 12వ వేతన ఒప్పంద కమిటీ తదితర సమస్యలపై తక్షణమే స్పందించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ తుమ్మల రాజారెడ్డి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కార్మికులను సమీకరించి ఆందోళనలు చేపట్టేందుకు సిద్ధమవుతామని హెచ్చరించారు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే–5 గనిపై యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్. వెంకటస్వామి ఆధ్వర్యంలో, నేలబోయిన కుమారస్వామి నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో నూతనంగా విధుల్లో చేరిన యువ కార్మికులను తుమ్మల రాజారెడ్డి కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిబంధనల ప్రకారమే కొత్త బొగ్గు గనులను సింగరేణికి కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని గొప్పలు చెప్పుకుంటున్న బీజేపీ నాయకులు, 12వ వేతన ఒప్పంద కమిటీ విషయంలో ఇప్పటివరకు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డిపై ఒత్తిడి తీసుకువచ్చి వేతన ఒప్పంద ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు.ప్రతి మూడు నెలలకోసారి పెరిగిన ధరలకు అనుగుణంగా పెరగాల్సిన కరువు భత్యం (డీఏ) విషయంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. వేజ్ బోర్డు పరిధిలో వేతనాల పెంపునకు కూడా అడ్డంకులు సృష్టిస్తోందని ఆరోపించారు. సింగరేణి యాజమాన్యం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డివిడెండ్ల రూపంలో నిధులు తీసుకోవడంతోపాటు కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్), జిల్లా ఖనిజ నిధి (డీఎంఎఫ్టీ) నిధులను తమకు అనుకూలమైన ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు వినియోగించుకుంటున్నాయని, కార్మికుల సమస్యలను మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. బొగ్గు సరఫరాపై కాకుండా యాజమాన్యానికి రావాల్సిన బకాయిలపై సమీక్షలు నిర్వహించాలని కోరారు.గత ప్రభుత్వ హయాంలో మాదిరిగానే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రాజకీయ జోక్యంతో జాబ్ మేళాలు నిర్వహిస్తోందని, కార్మికులకు అందించాల్సిన నియామక పత్రాలను సైతం సకాలంలో ఇవ్వకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఈ రాజకీయ జోక్యం ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తప్పదని హెచ్చరించారు. నిధుల కొరత కారణంగా కార్మికులకు అందించాల్సిన పనిముట్లు సైతం సరఫరా కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు యాజమాన్యంపై ఒత్తిడి తీసుకువచ్చి నాణ్యమైన పనిముట్లు అందించడంతోపాటు ఇతర సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యాయని విమర్శించారు.లాభాల వాటా పంపిణీ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇచ్చిన హామీలను ఇప్పటికైనా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ సమస్యలను పరిష్కరించడంతోపాటు డిపెండెంట్ ఉద్యోగాలకు సంబంధించిన నియామక పత్రాలు అందజేస్తామని ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు అమలు కాలేదన్నారు. సింగరేణిలో పారిశ్రామిక వివాదాలు తలెత్తకముందే పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. దీపావళిలోపు సొంతింటి పథకాన్ని ప్రారంభించకపోతే మరోసారి నిరాహార దీక్ష చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం

చేశారు.అలాగే కార్మికుల వేతనాల నుంచి రికవరీ అవుతున్న కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ (సీఎంపీఎఫ్) వివరాలు పోర్టల్‌లో సక్రమంగా అప్‌డేట్ కాకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్య పరిష్కారానికి యాజమాన్యం సీఎంపీఎఫ్ అధికారులపై ఎందుకు ఒత్తిడి తీసుకురావడం లేదని ప్రశ్నించారు. కార్మిక సమస్యల పరిష్కారంలో ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ యాజమాన్యంపై ఒత్తిడి తీసుకువచ్చి విజయం సాధించామని చెప్పుకుంటున్న సంఘాలు వాస్తవ సమస్యల పరిష్కారంలో తమ బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. గుర్తింపు సంఘం కాలపరిమితి ముగిసిన నేపథ్యంలో అన్ని కార్మిక సంఘాలను సమానంగా చూడాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి ఇప్ప నరేష్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ చిగురు లక్ష్మణ్, బట్టు సురేందర్, పుప్పాల మహేష్, కె. ప్రభాకర్, సీహెచ్. కమల్ కుమార్, కె. వినయ్, జి. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం చేయొద్దు

రెవెన్యూ, భూ భారతి, మీ–సేవ ఫైళ్లను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

మంచిర్యాల, 30,అక్టోబర్ (ప్రజాజ్యోతి): ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను ఎలాంటి జాప్యం లేకుండా సకాలంలో పరిష్కరించాలని, కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లాలోని నస్పూర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన సందర్శించి, వివిధ రెవెన్యూ అంశాలకు సంబంధించి జరుగుతున్న పనుల పురోగతిని అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జి.ఓ. నంబర్లు 76, 59, ఎస్.ఐ.ఆర్. ప్రక్రియ, భూ భారతి కింద పెండింగ్‌లో ఉన్న ఫైళ్లు, మీ–సేవ ద్వారా జారీ చేయాల్సిన వివిధ ధ్రువపత్రాల దరఖాస్తుల పరిష్కార స్థితిగతులపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఎస్.ఐ.ఆర్. ప్రక్రియను మరింత వేగవంతం చేసి, నిర్దేశించిన కాలపరిమితిలోగా పూర్తి చేయాలని సూచించారు. భూ భారతి, ప్రభుత్వ ఉత్తర్వులకు సంబంధించిన ఫైళ్లతో పాటు మీ–సేవ ద్వారా జారీ చేయాల్సిన పెండింగ్ ధ్రువపత్రాల దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని తెలిపారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా చూడాలని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని స్పష్టం చేశారు. పెండింగ్ ఫైళ్లపై ప్రత్యేక దృష్టి సారించి, రోజువారీ పురోగతిని పర్యవేక్షించాలని, అధికారులు తమ విధుల పట్ల బాధ్యతాయుతంగా

వ్యవహరించాలని జిల్లా అదనపు కలెక్టర్ వి. రాములు సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి కార్మికులకు శుభవార్త.....

నవంబర్ 5న సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్

ఒక్కో కార్మికుడికి గరిష్టంగా రూ.1,10,250 చెల్లింపు.. బోనస్ కోసం రూ.419 కోట్ల కేటాయింపు

38 వేల మంది కార్మికులకు లబ్ధి.. నెల రోజుల్లోనే దసరా, దీపావళి బోనస్‌లతో ఒక్కొక్కరికి సగటున రూ.2.65 లక్షలు

మంచిర్యాల, 30,అక్టోబర్ (ప్రజాజ్యోతి): సింగరేణి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం మరో తీపి కబురు అందించింది. ఇటీవల దసరా సందర్భంగా లాభాల వాటా బోనస్‌ను అందుకున్న కార్మికులకు తాజాగా దీపావళి బోనస్‌ను కూడా ప్రకటించింది. నవంబర్ 5వ తేదీన సింగరేణి ఉద్యోగుల బ్యాంకు ఖాతాల్లో దీపావళి బోనస్ జమ చేయనున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఈ మేరకు శుక్రవారం సింగరేణి యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేశారు.దీపావళి బోనస్ కింద మొత్తం రూ.419 కోట్లను చెల్లించనున్నట్లు, ఒక్కో కార్మికుడికి గరిష్టంగా రూ.1,10,250 అందనున్నట్లు ప్రకటించారు. సుమారు 38 వేల మంది కార్మికులు ఈ బోనస్ ద్వారా లబ్ధి పొందనున్నారు. రాష్ట్రానికి వెలుగులు పంచుతున్న సింగరేణి సంస్థ అభివృద్ధి, విస్తరణకు ప్రజా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందని భట్టి విక్రమార్క వివరించారు. ఈ నెలలోనే లాభాల వాటా కింద దాదాపు రూ.600 కోట్లు చెల్లించామని, తాజాగా మరో రూ.419 కోట్ల దీపావళి బోనస్ అందించనున్నట్లు తెలిపారు. బొగ్గు రంగంలో పెరుగుతున్న పోటీని అధిగమించేందుకు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించే దిశగా కార్మికులు, యాజమాన్యం కృషి చేయాలని సూచించారు.

నవంబర్ 5న బ్యాంకు ఖాతాల్లో జమ...

ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి సంబంధిత పర్సనల్, ఫైనాన్స్ విభాగాల అధికారులతో మాట్లాడి నవంబర్ 5వ తేదీన కార్మికుల బ్యాంకు ఖాతాల్లో బోనస్ జమ చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

ఎన్‌సీడబ్ల్యూఏ ఉద్యోగులకే వర్తింపు...

ఈ దీపావళి బోనస్ కేవలం ఎన్‌సీడబ్ల్యూఏ పరిధిలోని కార్మికులకు మాత్రమే వర్తిస్తుందని, అధికారులకు వర్తించదని యాజమాన్యం స్పష్టం చేసింది. గత ఆర్థిక సంవత్సరంలో భూగర్భ గనుల్లో 190 పని దినాలు, ఓపెన్‌కాస్ట్, సర్ఫేస్ విభాగాల్లో 240 పని దినాలు పూర్తి చేసిన కార్మికులకు పూర్తి స్థాయి బోనస్ అందుతుంది. అంతకంటే తక్కువ పని దినాలు ఉన్నవారికి వారు పనిచేసిన రోజులకు అనుగుణంగా నిష్పత్తి ప్రకారం బోనస్ లెక్కించి చెల్లిస్తారు. అయితే బోనస్ పొందేందుకు గత ఆర్థిక సంవత్సరంలో కనీసం 30 రోజులు పనిచేసి ఉండాలనే అర్హతను నిర్ణయించారు.

నెల రోజుల్లోనే రూ.2.65 లక్షల సగటు ప్రయోజనం..

దసరా, దీపావళి బోనస్‌లతో నెల రోజుల వ్యవధిలోనే ఒక్కో కార్మికుడికి సగటున దాదాపు రూ.2.65 లక్షల మేర ఆర్థిక

ప్రయోజనం అందనుంది. ఈ రెండు బోనస్‌ల రూపంలో సింగరేణి యాజమాన్యం కార్మికులకు కలిపి సుమారు రూ.1,020 కోట్లను చెల్లించనుంది. ఈ సందర్భంగా సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి సింగరేణి కార్మికులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. బోనస్ రూపంలో అందిన మొత్తాన్ని కుటుంబ అవసరాలకు వినియోగించుకోవడంతో పాటు, వీలైనంత మేర పొదుపు చేసుకోవాలని సూచించారు. పండుగల స్ఫూర్తితో ఉత్సాహంగా విధులు నిర్వహిస్తూ గనుల వారీగా, శాఖల వారీగా నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

ప్రభుత్వ విద్యా, వైద్య సంస్థల్లో సౌకర్యాల మెరుగుదలకు ప్రత్యేక చర్యలు

- కలెక్టర్ కుమార్ దీపక్

జన్నారం,అక్టోబర్30(ప్రజాజ్యోతి):మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ శుక్రవారం జన్నారం మండల కేంద్రంలో పర్యటించారు. ప్రభుత్వ విద్యాసంస్థలు, ఆసుపత్రులలో సౌకర్యాల మెరుగుదలకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించి నిర్మాణంలో ఉన్న ప్రహరీ గోడ పనులను పరిశీలించారు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు, విద్యార్థుల సంఖ్య,వారికి అందిస్తున్న సౌకర్యాలు, భోజన మెనూ అమలును పరిశీలించారు. విద్యార్థులకు నిర్ణీత మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి నిర్మాణంలో ఉన్న అదనపు గదుల పనులను పరిశీలించారు. పనులు దాదాపు పూర్తయ్యే దశలో ఉన్నందున మిగిలిన పనులను త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకు రావాలని తెలిపారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. నిర్మాణంలో ఉన్న భోజనశాల పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.తదుపరి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య

కేంద్రాన్ని (గాజు) సందర్శించి వైద్య సేవలు, రోగులకు అందుతున్న చికిత్స, ఆసుపత్రి నిర్వహణను పరిశీలించారు. జిల్లాలో డెంగ్యూ కేసులు నమోదైన గ్రామాల వివరాలను సేకరించి, సంబంధిత ప్రాంతాలలో నీటి నమూనాలను పరీక్షించాలని వైద్యాధికారులను ఆదేశించారు. దోమల వృద్ధికి కారణమయ్యే నీటి నిల్వలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వారానికొకసారి / కనీసం నెలకు ఒకసారి ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.అనంతరం మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ జి. బక్కయ్య, ఎంపీడీవో ఉమర్ షరీఫ్ లతో కలిసి భూ భారతి దరఖాస్తుల

పరిష్కారం, పెండింగ్ రెవెన్యూ సమస్యలపై ఆరా తీశారు.ఎంపీడీఓ తో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి, వివిధ దశలలో ఉన్న ఇండ్ల వివరాలు, పారిశుధ్య కార్యక్రమాల అమలుపై సమీక్షించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడుతూ... ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుకను అందిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇండ్లు నిర్మించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బక్కయ్య, ఎంపీడీవో ఉమర్ షరీఫ్, కేజీబీవీ ప్రత్యేక అధికారి శ్రీవాణి, ఆశ్రమ పాఠశాల హెచ్ఎం శివరాజం సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల స్ఫూర్తితో ప్రజాసేవకు పెద్దపీట

కోటపల్లి పోలీస్ స్టేషన్‌లో మెగా రక్తదాన శిబిరం, ఉచిత కంటి పరీక్షలు

134 యూనిట్ల రక్త సేకరణ.. సుమారు 100 మందికి కంటి పరీక్షలు

మంచిర్యాల, 30,అక్టోబర్ (ప్రజాజ్యోతి): పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకుని ప్రజాసేవే లక్ష్యంగా చెన్నూరు రూరల్ సర్కిల్ పోలీసులు పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సమాజ రక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి సేవా స్ఫూర్తిని కొనసాగించే ఉద్దేశంతో రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, మంచిర్యాల డీసీపీ, జైపూర్ ఏసీపీ పర్యవేక్షణలో కోటపల్లి పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం మెగా రక్తదాన శిబిరం, ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపీఎస్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీస్ అమరవీరుల సేవలు, త్యాగాలను స్మరించుకుంటూ వారి అంకితభావాన్ని కొనియాడారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలు ఎప్పటికీ మరువలేనివని

పేర్కొన్నారు. వారి ధైర్యం, కర్తవ్యనిష్ఠ, సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ప్రజలకు సేవలందించడమే వారికి అందించే నిజమైన నివాళి అని తెలిపారు.

134 యూనిట్ల రక్త సేకరణ

ఈ సందర్భంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి యువత, స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. స్వచ్ఛందంగా ముందుకొచ్చిన యువకులు, స్థానికులు రక్తదానం చేయగా మొత్తం 134 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ప్రమాదాలు, అత్యవసర వైద్య పరిస్థితులు, శస్త్రచికిత్సల సమయంలో రక్తం ఎంతోమంది ప్రాణాలను కాపాడుతుందని అధికారులు తెలిపారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఆరోగ్యపరంగా అర్హులైన ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదాతలను ఈ సందర్భంగా అభినందించారు.

సుమారు 100 మందికి ఉచిత కంటి పరీక్షలు

ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా నిర్వహించిన ఉచిత కంటి పరీక్షల శిబిరంలో సుమారు 100 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి అవసరమైన వైద్య సలహాలు అందించారు. కంటి ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకోవాలని అధికారులు సూచించారు.

మహిళలకు చీరలు, యువతకు వాలీబాల్ కిట్లు

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను కేవలం స్మరణ కార్యక్రమాలకే పరిమితం చేయకుండా ప్రజా సంక్షేమానికి ఉపయోగపడే మరిన్ని కార్యక్రమాలకు పోలీసులు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా మహిళలకు చీరల పంపిణీ, గ్రామీణ యువతలో

క్రీడాస్ఫూర్తిని ప్రోత్సహించేందుకు వాలీబాల్ కిట్ల పంపిణీకి ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. అలాగే చెన్నూరు రూరల్ సర్కిల్ పరిధిలోని డ్రైవర్లకు ఎలాంటి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ఉచితంగా డ్రైవింగ్ లైసెన్సులు పొందేలా పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక చొరవ తీసుకోనున్నారు.మహిళలకు అండగా నిలవడం, గ్రామీణ యువతను క్రీడల వైపు ప్రోత్సహించడం, డ్రైవర్లకు చట్టబద్ధమైన లైసెన్సులు పొందేందుకు సహకరించడం వంటి కార్యక్రమాలు వివిధ వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూర్చనున్నాయి. పారదర్శకంగా, ప్రజలకు ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలనే పోలీసుల సంకల్పానికి ఈ కార్యక్రమాలు నిదర్శనంగా నిలుస్తున్నాయని అధికారులు పేర్కొన్నారు.

ప్రజలతో మమేకమవుతూ.. ప్రజల కోసం పోలీస్ శాఖ

పోలీస్ శాఖ విధులు కేవలం నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణకే పరిమితం కావని, ప్రజల ఆరోగ్యం, సంక్షేమం, సామాజిక అభివృద్ధికి తోడ్పడటం కూడా తమ బాధ్యతలో భాగమని ఈ కార్యక్రమం చాటిచెప్పింది. ప్రజలకు మరింత చేరువ కావడంతో పాటు పోలీస్ శాఖపై నమ్మకం, భరోసాను పెంపొందించేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు దోహదపడతాయని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, చెన్నూరు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆర్. కృష్ణ, కోటపల్లి ఎస్సై రాజశేఖర్, నిల్వాయి ఎస్సై నాగరాజు, రెడ్‌క్రాస్ మంచిర్యాల జిల్లా జనరల్ సెక్రటరీ మహేందర్, తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్, ఉత్తమ్, కోటపల్లి మండల సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, పోలీస్ సిబ్బంది, యువకులు, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంస్థల్లో మెరుగైన సేవలే లక్ష్యం

– విద్యార్థులకు గణితం బోధించిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

– దండేపల్లిలో పలు ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

దండేపల్లి, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి): జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఇతర ప్రభుత్వ కార్యాలయాలపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ధ్యేయంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన దండేపల్లి మండల కేంద్రంలో పర్యటించి పలు అభివృద్ధి పనులు, సంస్థలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహశీల్దార్ రోహిత్ దేశ్‌పాండే, ఎంపీడీవో ప్రసాద్ ఆయన వెంట ఉన్నారు.

కళాశాల భవనం పూర్తికి ఆదేశం

జడ్పీ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలను పరిశీలించిన కలెక్టర్.. అసంపూర్తిగా ఉన్న కళాశాల భవన నిర్మాణ పనులను టెండర్ ప్రక్రియ ద్వారా త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

ఉపాధ్యాయుడిలా మారి..:

జడ్పీ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి గదికి వెళ్లిన కలెక్టర్, విద్యార్థుల అభ్యసన స్థాయిని పరిశీలించారు. స్వయంగా గణిత పాఠ్యాంశాన్ని బోధించి విద్యార్థులను ఉత్సాహపరిచారు.

వైద్య సేవలపై ఆరా

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, రిజిస్టర్లు, పడకలను పరిశీలించారు. ప్రైవేట్ ఆసుపత్రుల వైపు వెళ్లకుండా, ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాల సంఖ్య పెరిగేలా గర్భిణులకు అవగాహన కల్పించాలని వైద్యులను కోరారు. సిబ్బంది విధుల్లో సమయపాలన పాటించాలని, మందులను అందుబాటులో ఉంచాలని హెచ్చరించారు.

రెవెన్యూ, ఇందిరమ్మ ఇళ్లపై సమీక్ష

తహశీల్దార్ కార్యాలయంలో భూభారతి, రెవెన్యూ పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై ఆరా తీశారు. మండలంలో ఇందిరమ్మ ఇళ్ల

పురోగతిని ఎంపీడీవోను అడిగి తెలుసుకుని, నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు.

నవంబర్‌లో లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాలి

సీపీఆర్ఎంఎస్ వైద్య సేవల పునరుద్ధరణకు తప్పనిసరి

విశ్రాంత ఉద్యోగులు, వారి భార్యలు ఆన్‌లైన్‌లో జీవన ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలి

శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్

మంచిర్యాల, 30,అక్టోబర్ (ప్రజాజ్యోతి):సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు నిరంతరాయంగా అందించేందుకు సంస్థ అమలు చేస్తున్న సీపీఆర్ఎంఎస్ (కార్పొరేట్ పర్మనెంట్ రిటైర్డ్ ఎంప్లాయీస్ మెడికల్ స్కీమ్) సేవలను కొనసాగించుకోవడానికి నవంబర్ మాసంలో తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ శుక్రవారం సూచించారు. విశ్రాంత ఉద్యోగులకు సైతం కార్పొరేట్ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో సింగరేణి సంస్థ సీపీఆర్ఎంఎస్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చిందని, ఇప్పటికే వేలాది మంది రిటైర్డ్ ఉద్యోగులు ఈ సేవలను వినియోగించుకుంటున్నారని తెలిపారు. ప్రతి సంవత్సరం నవంబర్ మాసంలో సీపీఆర్ఎంఎస్ కార్డులను రెన్యువల్ చేసుకోవడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో సీపీఆర్ఎంఎస్ కార్డులు కలిగిన విశ్రాంత ఉద్యోగులు, వారి భార్యలు నవంబర్ నెలలో మీ సేవ కేంద్రం ద్వారా లేదా మొబైల్‌లోని జీవన్ ప్రమాణ్ ఆండ్రాయిడ్ అప్లికేషన్ ద్వారా ఆన్‌లైన్‌లో లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలని సూచించారు. లైఫ్ సర్టిఫికెట్ సమర్పించిన వారికి మాత్రమే సీపీఆర్ఎంఎస్ వైద్య సేవలు కొనసాగుతాయని తెలిపారు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా పరిధిలో ఇప్పటివరకు దాదాపు 10 వేల మంది విశ్రాంత ఉద్యోగులకు సీపీఆర్ఎంఎస్ కార్డులు మంజూరు చేసినట్లు జీఎం వెల్లడించారు. కార్డులు పొందిన ప్రతి ఒక్కరూ నవంబర్ మాసంలో తప్పనిసరిగా రెన్యువల్ ప్రక్రియ పూర్తి చేసుకొని సింగరేణి సంస్థ కల్పిస్తున్న కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్య సేవలను నిరాటంకంగా పొందాలని ఆయన కోరారు.

రోజుకు 12 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలి

లక్ష్యానికి అనుగుణంగా ఓబీ తొలగింపు జరగాలి..

నవంబర్ 1 నుంచి రోజుకు ఐదు రేకుల డిస్పాచ్

శ్రీరాంపూర్ ఓసీపీ పనిప్రదేశాల తనిఖీలో ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్

మంచిర్యాల,30, అక్టోబర్ (ప్రజాజ్యోతి): 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను శ్రీరాంపూర్ ఏరియా అధిగమించేలా అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో కృషి చేయాలని ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. లక్ష్య సాధనలో భాగంగా శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు (ఎస్ఆర్‌పీ ఓసీపీ)లో ప్రతిరోజూ 12 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలని స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన ఎస్ఆర్‌పీ ఓసీపీ పనిప్రదేశాలను తనిఖీ చేసి, క్షేత్రస్థాయిలో ఉత్పత్తి పరిస్థితులను పరిశీలించారు. రక్షణతో కూడిన నిరంతర బొగ్గు ఉత్పత్తి సాధనకు అనుసరించాల్సిన వ్యూహాలపై అధికారులకు, ఉద్యోగులకు పలు సూచనలు చేశారు. రోజువారీ బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి అనుగుణంగా ఓవర్‌బర్డెన్ (ఓబీ) తొలగింపు పనులు కూడా వేగవంతంగా జరగాలని ప్రైవేట్ ఓబీ కాంట్రాక్టు ప్రతినిధులను ఆదేశించారు. 2026--27 ఆర్థిక సంవత్సరానికి శ్రీరాంపూర్ ఏరియాకు సంస్థ కేటాయించిన లక్ష్యాన్ని అధిగమించాలంటే ఎస్ఆర్‌పీ ఓసీపీలో రోజుకు 12 వేల టన్నుల బొగ్గు వెలికితీత తప్పనిసరి అని జీఎం పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా బొగ్గుకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని నవంబర్ 1వ తేదీ నుంచి రోజుకు ఐదు రేకుల బొగ్గు డిస్పాచ్ జరగాలని సూచించారు. ఏరియా నిర్దేశిత లక్ష్యాల సాధనకు రక్షణకు ప్రాధాన్యమిస్తూ ఉత్పత్తిని పెంచాలని అధికారులకు, ఉద్యోగులకు పిలుపునిచ్చారు. ఈ తనిఖీలో జీఎంతో పాటు బెల్లంపల్లి రీజియన్ జీఎం (సేఫ్టీ) రఘుకుమార్, ప్రాజెక్టు ఆఫీసర్ సీహెచ్ వెంకటేశ్వర్లు, మేనేజర్ ఐ. శ్రీనివాస్, ప్రాజెక్టు ఇంజినీర్ నాగరాజు, సర్వేయర్ సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోటపల్లి పోలీస్ స్టేషన్‌లో ఐ క్యాంపు

విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో ఆలయ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

చెన్నూరు నియోజకవర్గం, అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి):చెన్నూరు నియోజకవర్గంలోని కోటపల్లి మండల పోలీస్ స్టేషన్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఐ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొని, ఫౌండేషన్ ద్వారా చేపడుతున్న సేవా కార్యక్రమాలను వివరించారు. ముఖ్యంగా విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో ఫౌండేషన్ అందిస్తున్న సేవల గురించి వివరించారు. అనంతరం ఏసీపీ వెంకటేశ్వర్లు, సీఐ కృష్ణ, ఎస్ఐ రాజశేఖర్‌లను ఆలయ ఫౌండేషన్ ప్రతినిధులు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పరికిపండ్ల నరహరి ఐఏఎస్ రచించిన 'ఓబీసీ పోరుబాట' పుస్తకాలను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ అదనపు సీఈఓ మిట్టపల్లి రాజేంద్ర కుమార్, రసపెల్లి రవికుమార్, అలమర్తి శిరీష్, కమటం కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

యువతను పట్టిపీడిస్తున్న పొగాకు మహమ్మారి..

- తాళ్లపేట జడ్పీ పాఠశాలలో ఘనంగా 'టొబాకో ఫ్రీ యూత్ క్యాంపెయిన్'
- చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని డాక్టర్ వంశీకృష్ణ పిలుపు
- పొగాకు రహిత పాఠశాలగా తీర్చిదిద్దాలని ప్రతిజ్ఞ చేసిన విద్యార్థులు

దండేపల్లి, అక్టోబర్ 30(ప్రజాజ్యోతి):యువతను పొగాకు మహమ్మారి బారి నుంచి రక్షించడమే లక్ష్యంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు తాళ్లపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'టొబాకో ఫ్రీ ఇన్స్టిట్యూషన్' - 'టొబాకో ఫ్రీ యూత్ క్యాంపెయిన్' కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ రత్నం తులసిపతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తాళ్లపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ కె. వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

దుష్పరిణామాలపై అవగాహన:

ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ.. సిగరెట్లు, గుట్కా, పొగాకు పదార్థాల వినియోగం వల్ల కలిగే తీవ్ర దుష్పరిణామాలు, ప్రాణాంతక వ్యాధుల గురించి వివరించారు. చిన్న వయసులోనే విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలై తమ విలువైన భవిష్యత్తును పాడు చేసుకోవద్దని హితవు పలికారు. పాఠశాలను పూర్తిస్థాయిలో 'పొగాకు రహిత సంస్థ' (టొబాకో ఫ్రీ ఇన్స్టిట్యూషన్)గా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

పొగాకు రహిత ప్రతిజ్ఞ:

ఈ అవగాహన సదస్సులో విద్యార్థులు ఉత్సాహంగా పాలుపంచుకున్నారు. తాము ఎప్పుడూ పొగాకు జోలికి వెళ్లబోమని, తోటివారికీ దీనిపై అవగాహన కల్పిస్తామని విద్యార్థులు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది లక్ష్మీనారాయణ, మార్త, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు మరియు విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పేద వృద్ధుడి దహన సంస్కారాలకోసం ఆర్థిక సహాయం

ండేపల్లి,అక్టోబర్30(ప్రజాజ్యోతి) మండలం తాళ్లపేట గ్రామంలోనీ గిరుకలవాడకు చెందిన గూడెం పెద్ద మనీషి బోయిని చెంద్రయ్య (70) అనారోగ్యం తో శుక్రవారం మృతి చెందినాడు. దండేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కంది సతీష్ కుమార్ నాయకులు, కార్యకర్తలతో కలిసి మృతుడి ఇంటికి వెళ్లి “చెంద్రయ్య పార్థివాదేహని”కి నివాళులు అర్పించి, కుటుంబాన్ని పరామర్శించి నారు. నిరుపేద కుటుంబానికి చెందిన బోయిని చెంద్రయ్య దహన సంస్కారాలకోసం మృతుడి భార్య బోయిని మల్లవ్వ మరియు వారి కుటుంబ సభ్యులకు 5000/- ఐదు వేల రూపాయలు ఆర్తిక సహాయం అంధించినారు. ఈ కార్యక్రమం లో సతీష్ తో పాటు తల్లాపేట్ మాజీ సర్పంచ్, పిఎసీస్ సభ్యుడు అడై కాంతారావు,మాజీ

ఉప సర్పంచ్ ఎర్రం మల్లేష్, ఎరుకల సంగం తల్లాపెట్ అద్యక్షుడు చిన్న ఎల్లయ్య, నాయకులు గోపతి లక్ష్మయ్య, నాగమల్లు, రాజు, సల్లు భాయ్, మృత్యుడి కుటుంబసభ్యులు ఉన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ కిసాన్ మోర్చా విమర్శలు

దండేపల్లి, అక్టోబర్ 30(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో ఎల్నినో పరిస్థితులు, కరెంట్ కోతలు, సాగునీరు అందక రైతులు అల్లాడుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకుండా పసలేని కార్యక్రమాలతో కాలయాపన చేస్తోందని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గోపతి రాజయ్య మండిపడ్డారు. మండల పార్టీ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫసల్ బీమా యోజన అమలు చేయకపోవడం, రైతు బీమా ప్రీమియం చెల్లించకపోవడంతో చనిపోయిన రైతుల కుటుంబాలకు సాయం అందడం లేదన్నారు. అలాగే డిల్లీలో దీపావలి వేళ రామ్‌లీలా మైదానంలో నిబంధనల పేరుతో వ్యాపారుల పొట్టకొట్టాలని చూడటం కాంగ్రెస్ హిందూ వ్యతిరేక విధానానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో ఎర్రం విజేందర్, వనపర్తి రాకేష్, ఎంబడి సురేందర్, కర్ణాల కిషన్,

కారుకూరి తిరుపతి, లక్కాకుల బుచ్చన్న, గొల్ల మల్లేష్, గుర్రం రాజన్న, గురు ప్రసాద్, రాస శ్రీనివాస్, నాలిమెల సుధీర్ వర్మ, సిపిరిశెట్టి శ్రీనివాస్, కామచంద్రయ్య, టేకుమట్ల గురువయ్య, స్వర్గం శంకరయ్య, కర్నాల అశోక్, డి. కొండ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

పేద అర్చక కుటుంబానికి శ్రీవైష్ణవ సేవా సంఘం అండ

మృతుడి కుటుంబానికి రూ.54 వేల ఆర్థిక సహాయం అందజేత

దేవాదాయ శాఖ ద్వారా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలి: శ్రీవైష్ణవ సేవా సంఘం విజ్ఞప్తి

మంచిర్యాల, 30,అక్టోబర్ (ప్రజాజ్యోతి): మంచిర్యాల జిల్లా నస్పూర్ మండలం సంఘమల్లయ్యపల్లి గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో పూజారిగా పనిచేస్తున్న పేద శ్రీవైష్ణవ అర్చకుడు శిరీషన హాల్ మురళీధరాచార్యులు ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. ఆయనకు భార్యతో పాటు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. కుటుంబానికి జీవనాధారంగా ఉన్న ఆయన ఆకస్మిక మరణంతో ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయింది. ఈ నేపథ్యంలో మంచిర్యాల జిల్లా శ్రీవైష్ణవ సేవా సంఘం అధ్యక్షులు గోవర్ధనగిరి అనంతాచార్యులు, ప్రధాన కార్యదర్శి ఆచి వెంకటరమణాచార్యులు సంఘ సభ్యులతో కలిసి గురువారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబానికి అండగా నిలుస్తూ రూ.54 వేల ఆర్థిక సహాయాన్ని ఆయన భార్య, పిల్లలకు అందజేశారు. మృతుడి కుటుంబం దీనస్థితిలో ఉన్నందున దేవాదాయ శాఖ అధికారులు స్పందించి, ప్రభుత్వం ద్వారా ఆ కుటుంబానికి తగిన ఆర్థిక సహాయం

అందించాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు. అర్చక కుటుంబాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొదమగుళ్ల సత్యనారాయణాచార్యులు, వేద పండితులు గోవర్ధనగిరి నరసింహాచార్యులు, కనగర్తి శ్రీనాథాచార్యులు, కనగర్తి వాసుదేవాచార్యులు, డిన్నర్ సంపత్ కుమార్ ఆచార్యులు తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

రాత్రి వేళల్లో ఆశ్రమ పాఠశాల విద్యార్థుల సంచారం

విద్యార్థులు గ్రామానికి ఎందుకొస్తున్నారు? పర్యవేక్షణపై ప్రశ్నలు

చెన్నూరు నియోజకవర్గం, అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి): వేమనపల్లి మండలంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాత్రి వేళల్లో పాఠశాల బయట సంచరిస్తున్నారనే విషయం చర్చనీయాంశంగా మారింది. రాత్రి 7 గంటల తర్వాత పాఠశాల నుంచి కిలోమీటర్ల దూరంలో ఉన్న వేమనపల్లి గ్రామానికి విద్యార్థులు వస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. రాత్రి వేళల్లో విద్యార్థులు గ్రామానికి ఎందుకు వస్తున్నారు? ఏ అవసరంతో పాఠశాల నుంచి బయటకు వెళు తున్నారు? అనే ప్రశ్నలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి. విద్యార్థుల భద్రత దృష్ట్యా పాఠశాల యాజమాన్యం ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

అధికారులు స్పందించాలి

ఆశ్రమ పాఠశాల విద్యార్థుల కదలికలపై సంబంధిత అధికారులు విచారణ జరిపి, రాత్రి వేళల్లో పర్యవేక్షణను మరింత పటిష్ఠం చేయాలని స్థానికులు కోరుతున్నారు. విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యమిస్తూ, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

అఖిలభారత విశ్వకర్మ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత

దండేపల్లి, అక్టోబర్ 30(ప్రజాజ్యోతి):అఖిలభారత విశ్వకర్మ మహాసభ సంఘం ఆధ్వర్యంలో ఎల్లారం గ్రామానికి చెందిన జంబోజు సంతోష్ గారికి రూ. 15,000/- ఆర్థిక సాయాన్ని శుక్రవారం దండేపల్లిలో అందజేశారు. ఈ కార్యక్రమానికి సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు గంగాధర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కట్ట వెంకటాచారి ముఖ్య అతిథులుగా విచ్చేసి తమ చేతుల మీదుగా ఈ ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దండేపల్లి మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, దండేపల్లి పట్టణ అధ్యక్షుడు నూతల శ్రీకాంత్ చారి, ప్రధాన కార్యదర్శి ఇనాగుర్తు శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొని సంతోష్‌కి అండగా నిలుస్తూ ఈ సాయాన్ని అందించడం జరిగింది. విశ్వకర్మ కుటుంబ సభ్యులు ఈ సేవ్ కార్యక్రమం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

ఎస్ఐఆర్‌ను రద్దు చేయాలి

చీఫ్ ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి

పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు జాడి వంశీ, ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి

ఆసిఫాబాద్, అక్టోబర్ 30 ప్రజా జ్యోతి ఓటు హక్కును కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం ఎస్ఐఆర్ ప్రక్రియను తక్షణమే రద్దు చేయాలని పీడీఎస్‌యూ కొమురంభీం జిల్లా అధ్యక్షుడు జాడి వంశీ, ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి డిమాండ్ చేశారు. ఓటరు జాబితాల నుంచి తొలగించిన ఓట్లకు బాధ్యత వహిస్తూ చీఫ్ ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని కోరారు.జిల్లా కేంద్రంలోని జానకాపూర్‌లో గురువారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యూ) జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా కోట్లాది మంది ఓటర్ల పేర్లు జాబితాల నుంచి తొలగించినట్లు ఆరోపించారు. తెలంగాణలోనూ సుమారు 73.39 లక్షల ఓట్లు తొలగించినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయని పేర్కొన్నారు. ఓటు హక్కును కాలరాయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు.ఓటర్ల జాబితాల నుంచి పేర్లు తొలగించబడిన వారిలో ఆదివాసీలు, దళితులు, మైనార్టీలు, మహిళలు అధికంగా ఉన్నారని ఆరోపించారు. మరణించిన వారి పేర్లను మినహాయించి మిగిలిన తొలగించిన ఓట్లన్నింటినీ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని, ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత పాటించాలని కోరారు. ఎస్ఐఆర్ రద్దు చేసే వరకు విద్యార్థి, యువత పోరాటాలు కొనసాగిస్తారని హెచ్చరించారు. ఈ సమావేశంలో పిడిఎస్‌యూ ఆసిఫాబాద్ మండల ప్రధాన కార్యదర్శి జగజంపుల తరుణ్, జిల్లా నాయకులు సుమన్, డివిజన్ నాయకులు దేవదాస్, ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాత బాపు నాయక్‌కు ప్రశంసాపత్రం

ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలి

కోటపల్లి ఎస్ఐ రాజశేఖర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందజేత

చెన్నూరు నియోజకవర్గం, అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి):రక్తదానం ప్రాణదానంతో సమానమని బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్ బాపు నాయక్ అన్నారు. కోటపల్లి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఆయన స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన బాపు నాయక్ ను కోటపల్లి ఎస్ఐ రాజశేఖర్ అభినందించి, ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాపు నాయక్ మాట్లాడుతూ.. రక్తదానం అనేది కేవలం దానం మాత్రమే కాదని, ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడే గొప్ప మానవీయ సేవ అని పేర్కొన్నారు. మనం ఇచ్చే ఒక్క యూనిట్ రక్తం మరొకరి ప్రాణాలను నిలబెట్టే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానంపై అవగాహన పెంచుకుని, అర్హత ఉన్నవారు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.సమాజంలో మానవతా విలువలను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన కోటపల్లి పోలీసు శాఖకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రక్తదానం చేద్దాం.. ఆపదలో ఉన్నవారికి అండగా నిలుద్దాం.. ప్రాణదాతలుగా మారి మానవత్వాన్ని చాటుదాం అని బాపు నాయక్ పిలుపునిచ్చారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వివరాల పరిశీలన

పరందోలీ గ్రామంలో గెజిటెడ్ అధికారి ఆధ్వర్యంలో వెరిఫికేషన్

కెరమెరి, అక్టోబర్ 30 ప్రజా జ్యోతి కెరమెరి మండలంలోని పరందోలీ గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వివరాల పరిశీలన చేపట్టారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించిన వెరిఫికేషన్ కోసం గెజిటెడ్ అధికారిని గ్రామానికి తీసుకువచ్చి లబ్ధిదారుల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇళ్ల నిర్మాణానికి అర్హులైన లబ్ధిదారుల వివరాలు, ఇతర సంబంధిత అంశాలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన వారికి పథకం ప్రయోజనాలు అందేలా పరిశీలన చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పుష్పలత రాథోడ్, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, కారోబార్ విజయ్ రాథోడ్ పాల్గొన్నారు.

పరందోలీ--ఉమ్రీ ఘాట్ సెక్షన్ రోడ్డుకు మరమ్మతులు

గ్రామస్తుల రాకపోకలకు ఇబ్బందులు తొలగించేందుకు చర్యలు

కెరమెరి అక్టోబర్ 30 ప్రజా జ్యోతి కెరమెరి మండలంలోని పరందోలీ నుంచి ఉమ్రీ ఘాట్ సెక్షన్ వరకు ఉన్న రహదారికి మరమ్మతులు చేపట్టారు. రహదారి దెబ్బతినడంతో వాహనదారులు, గ్రామస్తులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సర్పంచ్ పుష్పలత రాథోడ్ చొరవ తీసుకుని మరమ్మతు పనులు చేయించారు. రహదారిపై గుంతలను పూడ్చి ప్రయాణానికి అనువుగా తీర్చిదిద్దారు. దీంతో ఈ మార్గంలో ప్రయాణించే ప్రజలకు ఇబ్బందులు తగ్గనున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటామని సర్పంచ్ పుష్పలత రాథోడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలోని గ్రామ కార్యదర్శి వెంకటేష్ కారోబార్ విజయ్ రాథోడ్ తదితరులు ఉన్నారు

ఓట్ బచావో ర్యాలీకి జిల్లా కాంగ్రెస్ నేతలు

నవంబర్ 1న ఢిల్లీలో మెగా ర్యాలీ

జెండా ఊపి బస్సు ప్రయాణం ప్రారంభించిన సుగుణక్క, విశ్వప్రసాద్ రావు

ఆసిఫాబాద్, అక్టోబర్ 30 ప్రజా జ్యోతి ఢిల్లీలో నవంబర్ 1న నిర్వహించనున్న 'ఓట్ బచావో -- దేశ్ బచావో' మెగా ర్యాలీలో పాల్గొనేందుకు కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఢిల్లీకి బయలుదేరారు. ఆసిఫాబాద్‌లోని డీసీసీ కార్యాలయం వద్ద డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, మాజీ డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావు జెండా ఊపి బస్సు ప్రయాణాన్ని ప్రారంభించారు. ఆసిఫాబాద్, సిర్పూర్ (టి) నియోజకవర్గాలకు చెందిన మండల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులతో పాటు జిల్లా స్థాయిలోని వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు ఈ పర్యటనలో పాల్గొన్నారు. డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క కూడా నాయకులతో కలిసి ఢిల్లీకి బయలుదేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు హక్కు పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువ లు, రాజ్యాంగ సంరక్షణ లక్ష్యంగా ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడానికి, ఓటు హక్కు పవిత్రతను కాపాడేందుకు రాహుల్ గాంధీ చేపడుతున్న పోరాటానికి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మాజీ బాలేష్ గౌడ్, ఆసిఫాబాద్ రూరల్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపర్తి మురళి, ఇమ్రాన్, డీసీసీ కార్యవర్గ సభ్యురాలు దుర్గం కళావతి, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రగ్బీ పోటీల్లో శ్రీచైతన్య పాఠశాల మందమర్రి శాఖకు ప్రథమ బహుమతి

మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 30 ప్రజా జ్యోతి: శ్రీరాంపూర్ కాలనీలోని ప్రగతి స్టేడియంలో గురువారం నిర్వహించిన రగ్బీ క్రీడా పోటీల్లో శ్రీచైతన్య పాఠశాల మందమర్రి శాఖ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతిని కైవసం చేసుకున్నారు. ఈ పోటీల్లో మొత్తం ఏడు జట్లు పాల్గొనగా, మిగతా జట్లను అధిగమించి శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. విద్యార్థులు తమ క్రీడా నైపుణ్యం, పట్టుదల, క్రమశిక్షణ, సమిష్టి కృషితో ఈ విజయాన్ని సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించింది. పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్యా, ఏజీఎం అరవింద్ రెడ్డి , డీఎం సదాశివ రెడ్డి, జోనల్ కోఆర్డినేటర్ నాగరాజు, ప్రిన్సిపల్ ఎం. రమేష్, హైస్కూల్ డీన్ రవితేజ, ప్రైమరీ ఇన్‌చార్జ్ సునీత, ప్రీ-ప్రైమరీ ఇన్‌చార్జ్ తిరుమల, జోనల్ ఇన్‌చార్జ్ రాజేందర్, జయశ్రీ, రోజా రాణి, వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్, మాధురి తదితరులు విజేతలను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులను ప్రోత్సహిస్తూ, వారి ప్రతిభను వెలికితీయడంలో శ్రీచైతన్య పాఠశాల ఎల్లప్పుడూ ముందుంటుందని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. ఈ విజయంతో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల్లో ఆనందోత్సాహాలు నింపాయి.

టీఎస్‌ఆర్టీసీలో 31 మంది కండక్టర్లకు ఏ.డీ.సీ./కంట్రోలర్లుగా పదోన్నతులు

మంచిర్యాల డిపోకు చెందిన నలుగురికి పదోన్నతి..

30 రోజుల్లో కొత్త పోస్టుల్లో చేరాలని ఆదేశం

మంచిర్యాల, 30, అక్టోబర్ (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) ఆదిలాబాద్ రీజియన్ పరిధిలో పనిచేస్తున్న 31 మంది కండక్టర్లకు ఏ.డీ.సీ./కంట్రోలర్లుగా పదోన్నతులు కల్పిస్తూ ప్రాంతీయ మేనేజర్ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆదిలాబాద్ ప్రాంతీయ మేనేజర్ ఆమోదంతో 2026 అక్టోబర్ 29న కార్యాలయ ఉత్తర్వులు విడుదలయ్యాయి. డిపార్ట్‌మెంటల్ సెలక్షన్ కమిటీ 2026 సెప్టెంబర్ 19న చేసిన సిఫారసుల మేరకు ఈ పదోన్నతులు కల్పించారు. పదోన్నతి పొందిన ఉద్యోగులకు ఆర్‌పీఎస్--2021 పే స్కేల్ ప్రకారం రూ. 28,250 నుంచి రూ. 95,810 వరకు వేతన శ్రేణితో పాటు నిబంధనల ప్రకారం ఇతర అలవెన్సులు వర్తించనున్నాయి. ఉద్యోగుల ప్రస్తుత పని ప్రదేశాలు, పదోన్నతిపై కేటాయించిన కొత్త పోస్టింగుల వివరాలను ఉత్తర్వుల్లో వెల్లడించారు. మంచిర్యాల డిపోలో ప్రస్తుతం పనిచేస్తున్న టి.వి.ప్రసాద్ (స్టాఫ్ నంబర్ 310105), జి.ఎస్.నారాయణ (310755), ఎం.ఎస్.రెడ్డి (310758), కె.సునీల్ (307310)లకు ఏ.డీ.సీ./కంట్రోలర్లుగా పదోన్నతులు కల్పిస్తూ మంచిర్యాల డిపోలోనే పోస్టింగ్ ఇచ్చారు. దీంతో మంచిర్యాల డిపోకు చెందిన నలుగురు ఉద్యోగులకు పదోన్నతి లభించింది. పదోన్నతులకు సంబంధించి నిబంధనలు: పదోన్నతి పొందిన ఉద్యోగులు కొత్త బాధ్యతలు స్వీకరించిన తేదీ నుంచి ఏడాది పాటు ప్రొబేషన్‌లో ఉండాలి. ఈ సమయంలో వారి పనితీరు సంతృప్తికరంగా లేకపోతే ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండా తిరిగి పాత హోదాకు పంపించే అవకాశం ఉంటుంది. పదోన్నతిపై కేటాయించిన కొత్త పోస్టుల్లో 30 రోజుల్లోగా విధుల్లో చేరాలి. గడువులోగా చేరకపోతే తదుపరి ఎంపికల వరకు ఉన్నత హోదాపై హక్కును కోల్పోతారని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. సర్వీస్‌కు సంబంధించిన క్రమశిక్షణా కేసులు, ఉద్యోగుల నిజాయితీపై అనుమానాలు లేదా ఇతర విచారణలు పెండింగ్‌లో ఉన్నవారిని రిలీవ్ చేసే విషయంలో నిబంధనలు పాటించాలని సూచించారు. సంబంధిత యూనిట్ అధికారులు ఉద్యోగులను వెంటనే రిలీవ్ చేయడంతో పాటు, ప్రొబేషన్‌లో ఉన్న వారి పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షించి నివేదికలను ప్రాంతీయ మేనేజర్‌కు సమర్పించాలి. ఉన్నత హోదాలో వేతన స్థిరీకరణకు సంబంధించి ఉద్యోగులు 30 రోజుల్లోగా తమ ఆప్షన్‌ను తెలియజేయాలని ఆదేశించారు. కొత్త పోస్టింగ్‌కు రిలీవ్ అయిన ఉద్యోగులు సంబంధిత యూనిట్ అధికారికి రిపోర్ట్ చేయాలని, వారు విధుల్లో చేరిన తేదీని ప్రాంతీయ మేనేజర్ కార్యాలయానికి తెలియజేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పదోన్నతి పొందిన ఉద్యోగులకు అవసరమైన శిక్షణ అందించేందుకు జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ సెంటర్, వరంగల్ ప్రిన్సిపాల్‌కు శిక్షణ షెడ్యూల్‌ను రూపొందించి సంబంధిత డిపో మేనేజర్లకు తెలియజేయాలని సూచించారు. ఈ ఉత్తర్వులను అమలు చేయాలని ఆదిలాబాద్ రీజియన్ పరిధిలోని అన్ని డిపో మేనేజర్లు, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

వసతి గృహాలపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

ఆసిఫాబాద్, అక్టోబర్ 30 ప్రజా జ్యోతి ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ శాఖ పోస్ట్‌మెట్రిక్ వసతి గృహాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంటగది, వంట సామగ్రి, సరుకుల నిల్వ గదిని పరిశీలించారు. విద్యార్థినులతో మాట్లాడి భోజన సదుపాయాలు, వసతి గృహంలో కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. వంట సిబ్బంది వివరాలను కూడా తెలుసుకున్నారు. వసతి గృహ పరిసరాలు, వంటగది, మరుగుదొడ్లు, స్నానపు గదులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారికి నాణ్యమైన ఆహారం, మెరుగైన వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి జాదవ్ అంబాజీ, వసతి గృహ సంక్షేమ అధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు

భక్తిశ్రద్ధలతో దేవతామూర్తుల కల్యాణ వేడుకలు..

మంచిర్యాల, 30,అక్టోబర్ (ప్రజాజ్యోతి): పరిపూర్ణ ప్రేమావతారి భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో లోకకళ్యాణార్థం మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని రెడ్డి కాలనీలో ఉన్న శ్రీ సత్యసాయి ధర్మ నిలయంలో నిర్వహిస్తున్న దేవతామూర్తుల కల్యాణ మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ పవిత్ర కల్యాణ వేడుకల్లో మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు, కల్యాణ వేడుకల్లో వారు భక్తితో పాల్గొన్నారు.

దేగామ ఎస్సీ రైతులకుబోరు బావులు మంజూరుకి కృషి

ఆదిలాబాద్ ఎంపీ జీ నగేష్

బజార్ హత్నూర్, అక్టోబర్ 30,(ప్రజా జ్యోతి) బజార్హత్నూర్ మండలందే గామ రైతులకు బోరు బావులు మోటార్లు విద్యుత్ కనెక్ష న్ సుమారు 76 మంది రైతులకు ఇప్పించేందుకు ప్రతి పాదనలు పంపి త్వరగా మంజూరు అయ్యేలా కృషి చేస్తానని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ అన్నారు.ఈ మేరకు దే గామ గ్రామ దళిత రైతులు ఎంపి ని కలిసిన సందర్భం లో కేంద్ర ప్రభుత్వ నిధులతో ఈ పథకాన్ని మంజూరు చే యించాలని ఎంపీని కలిసి విన్నవించగా ఆయన ఈమేరకు హామీ ఇచ్చారు. ఎంపీని కలసిన వారిలో కానిందే భీమ్ రావు, సుభాష్, పట్ల ఉత్తమ్, బొంగురాల లక్ష్మణ్,తో పాటు పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాటిపల్లి గంగాధర్ రావు, బజార్ హాత్నూర్ పీఏసీఎస్ చైర్మెన్ వెంకన్న, సీనియర్ నాయకులు అల్కా గణేష్, జాదవ్ రమేష్ తదితరులు ఉన్నారు.

రాహుల్ కాంబ్లే కుటుంబా నికి న్యాయం చేయాలి

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ కు వినతిపత్రం

ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 30,(ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ పట్టణంలోని శ్రీ రామ్ కాలనీకి చెందిన రాహుల్ కాంబ్లే ఆత్మహత్య ఘటనపై సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులపై చట్టపర మైన చర్యలు తీసుకోవాలని కోరుతూ టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ వైస్ చైర్మన్ దుర్గం శేఖర్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. రిమ్స్ ఆసుపత్రిలో పనిచేస్తున్న వై ద్యులు, పోలీసులే తన మ రణానికి కారణమని ఆరో పిస్తూ, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేఖ రాసి రాహుల్ కాంబ్లే ఆత్మ హత్యకు పాల్పడిన విషయాన్ని ఎస్పీ దృష్టికి తీసు కెళ్లారు. ఈ ఘటనకు సం బంధించిన అన్ని అంశాలపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించి, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సానుకూలంగా స్పందిస్తూ, ఘటనపై తగిన విచారణ జరిపించి, బాధ్యులుగా తేలిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా చర్యలు చే పట్టి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తా మని హామీ ఇచ్చినట్లు దుర్గం శేఖర్ తెలిపారు.బాధిత కుటుంబానికి అండగా ఉంటామని, న్యాయం జరిగే వరకు అన్ని విధాలా సహక రిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ ఘటనను ఉన్న తాధికారు లు, రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి కూడా తీసుకెళ్లి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా కృషిచేస్తామని పేర్కొన్నారు.ఆయనతో బాధిత కుటుంబీకులు రాహుల్ కాంబ్లే తల్లి, తండ్రి, అంబేద్కర్ అసోసియే షన్ జిల్లా అధ్యక్షుడు భీమ్ రావు వాగ్మారే, తదితరులు ఉన్నారు.

జిల్లా కలెక్టర్ రాజర్షి షాను కలిసిన సీడబ్ల్యూసీ జనరల్ మేనేజర్ పంకజ్ సింగ్

ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 30,(ప్రజా జ్యోతి) సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొ రేషన్ (సిడబ్ల్యుసి) జనరల్ మేనేజర్ పంకజ్ సింగ్ శుక్ర వారం ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షిషాను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వ కంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లాలో నూతన గోదాముల నిర్మాణం, ఇప్పటికే ఉన్న నిల్వ సదుపాయాల విస్తరణ, వ్యవ సాయ ఉత్పత్తుల నిల్వ సామర్థ్యాన్ని పెంపొందించే అంశాలపై ఇరువురు చర్చించారు. రైతులు పండించిన పంటలను సురక్షితం గా నిల్వ చేసుకునేందుకు అవసరమై న మౌలిక వసతుల కల్పన తో పాటు, జిల్లాలో గోదాముల నిర్మాణానికి ఉన్న అ వకాశాలను పరిశీలించారు. తద్వారా వ్యవసాయ ఉత్పత్తుల నిల్వకు మరింత మెరుగైన సదుపాయాలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకునే అంశాలపై చర్చించారు.

ఎల్‌నినో ప్రభావం.. ఆరుతడి పంటలే మేలు!

నీటి ఎద్దడి ముప్పు పొంచి ఉంది.. ప్రత్యామ్నాయ పంటల సాగుతోనే రైతులకు మేలు

జొన్న, మొక్కజొన్నకు దూరంగా ఉండాలి

-- ఏఈఓ స్రవంతి సూచన

నేరడిగొండ, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి): ప్రస్తుతం నెలకొన్న ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం లోటు ఏర్ప డి, రానున్న రోజుల్లో కరువు పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని వ్యవసాయ విస్తరణాధికారి (ఏఈఓ) స్రవంతి హెచ్చరించారు. ఈ నేపథ్యంలో రైతులు వాతావరణ పరిస్థితులను ముందుగానే అంచనా వేసుకొని పంటల సాగులో మార్పులు చేసుకోవాలని సూచించారు. కుమారి, తర్ణం క్లస్టర్ పరిధిలోని గ్రామాల రైతులు ప్రస్తుత రబీ (యాసంగి) సీజన్‌లో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె కోరారు. ఈ విషయమై 'ప్రజాజ్యోతి' ప్రతినిధితో మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో సాగునీటి కొరత ఏర్పడే అవకాశాలు ఉన్నందున ఎక్కువ నీరు అవసరమయ్యే జొన్న, మొక్కజొన్న వంటి పంటల సాగుకు రైతులు దూరంగా ఉండాలని సూచించారు. వాటికి బదులుగా తక్కువ నీటితో, తక్కువ పెట్టుబడితో సాగు చేసుకునే శనగ, నువ్వులు, మినుములు, పెసర వంటి ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని వివరించారు. వాతావరణ పరిస్థితుల ను ముందుగానే గమనించి పంటల ఎంపికలో తగిన జాగ్రత్తలు తీసుకుంటే నీటి కొరత వల్ల కలిగే నష్టాలను నివారించవచ్చని తెలిపారు. ఆరుతడి పంటల సాగుతో పెట్టుబడి భారం తగ్గించు కోవడంతో పాటు, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థం గా వినియోగించుకొని మంచి దిగుబడులు సాధించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ ప్రణాళికాబద్ధంగా సాగు చేపట్టాలని ఏఈఓ స్రవంతి తెలిపారు.

గోలిమందు తిన్న ఎద్దు - పేలిన దవడ. విచారణ జరిపించాలి అంటున్న రైతులు

(ప్రజా జ్యోతి)ఖానాపూర్, అక్టోబర్ 30. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం మస్కాపూర్ గ్రామంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. అడవిలో మేతకు వెళ్లిన ఎద్దు గోలిమందు తినడంతో దాని దవడ పేలిపోయింది.గ్రామానికి చెందిన దెబ్బడి రాజేశ్వర్ కు చెందిన ఎద్దు శుక్రవారం సాయంత్రం అడవి ప్రాంతంలో మేత మేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. అడవి పందుల కోసం దుండగులు అమర్చిన నాటు బాంబుల ప్రమాదాన్ని నివారించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రకటనల్లో రైతులు కోరుతున్నారు అడవి పందుల కోసం వాడు ఇచ్చిన నాటుబాంబులు (గోలిమందు) ను ఎద్దు తినడంతో ఒక్కసారిగా పేలిపోయింది. దీంతో ఎద్దు దవడ భాగం పూర్తిగా తెగిపోయి తీవ్ర రక్తస్రావంతో విలవిలలాడింది.విషయం తెలుసుకున్న యజమాని వెంటనే పశువైద్యుడిని పిలిపించి చికిత్స చేయించారు. అయితే గాయం తీవ్రంగా ఉండటంతో ఎద్దు బతకడం కష్టమని డాక్టర్ తెలిపినట్లు బాధితుడు చెప్పాడు. అడవిలో ఇష్టానుసారంగా గోలిమందు పెడుతున్న దుండగులపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. వన్యప్రాణుల కోసం పెట్టే ఈ మందు మూగజీవాల ప్రాణాల మీదకు తెస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ ఘటనపై శుక్రవారం ఖానాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయనున్నట్లు, అలాగే అటవీ శాఖ అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్తానని బాధితుడు దెబ్బడి రాజేశ్వర్ తెలిపారు

రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటడం భేష్

ఎమ్మెల్యే బొజ్జు పటేల్, ఐటిడిఏ పిఓ మందమక రందు

ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 30,(ప్రజా జ్యోతి) ఇటీవల హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ ఖో ఖో పోటీల్లో అలం పూర్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ హాకీ పోటీల్లో విజేతలుగా నిలిచిన ఉమ్మడి అదిలాబాద్ జిల్లా క్రీడాకారులను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధి కారి మందమకరందులు అభినందించారు. బుధవా రం కేబి కాంప్లెక్స్ మైదానంలో వారికి సర్టిఫికెట్లు మోడల్స్ తప్పుల ను అందించారు జిల్లా జట్లలో 90 శాతం క్రీడాకారులు, ఉట్నూర్ క్రీడాకారులకు చెందిన గిరిజన విద్యా ర్థులు ఉండడం సంతోషం గా ఉందని చెప్పారు. కోచ్‌ల శిక్షణ వల్ల గత మూడేళ్లుగా రాష్ట్రస్థా యి జాతీయస్థాయిలోనూ గిరిజన క్రీడా పాఠశాల విద్యార్థుల సత్తాచాటుతూ జిల్లాకు ఐటిడిఏకు రాష్ట్రానికి గర్వకారణంగా నిలుస్తారన్నారని కొనియాడారు, క్రీడాకారులతో పోటీలు జరిగిన తీరు ఏ ఏ జట్లతో ఆడారు ఎన్ని పాయింట్లు గో ల్స్ తో గెలిచారు వారి అను భవాలు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఇ టీవల ఎమ్మెల్యే క్రీడా పాఠ శాల విద్యార్థులకు అందించి న కిట్లుతో ధరించిన వారితో ఫోటో దిగారు.ఈ కార్యక్ర మంలో ఏపీ ఓ జనరల్ జై వసంతరావు రాజ్కుమార్, డిడి అశోక్, డిటిడిఓలు ని హారిక సురేష్, డిప్యూటీ డి ఈఓ గొడం చందన్, క్రీడల అధికారి కె పార్థసారథి, భూ క్య రమేష్, మడావి షేకు, ఏ సిఎం ఓ జగన్ తదితరులు పాల్గొన్నారు.

ఆహార భద్రతా నిబంధనలు ఉల్లంఘించిన 14 సంస్థలపై చర్యలు

రూ.3.55 లక్షల జరిమానా విధించిన అదనపు కలెక్టర్ ఆర్. ఎస్ చిత్రు

నాణ్యత, పరిశుభ్రత ప్రమా ణాలు తప్పనిసరిగా పాటించాలి జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి బి. ప్రత్యూష

ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 30,(ప్రజా జ్యోతి) ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత విషయంలో నిర్లక్ష్యం వహిస్తూ, ఆహార భద్రతా నిబంధనలు ఉల్లంఘించే సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి బి. ప్రత్యూష స్పష్టం చేశారు.ఆహార భద్రత ప్రమాణాల చట్టం-- 200 6 కింద ఆదిలాబాద్ పట్ట ణంలోని వివిధ ఆహార వ్యాపార సంస్థలపై నమోదు చేసిన 14 కేసులను న్యాయ నిర్ణయ అధికారి, అదనపు కలెక్టర్ ఆర్ ఎస్ చిత్రు విచారించి పరిష్కరించినట్లు ఆమె తెలిపారు. ఈ కేసుల్లో సంబంధిత సంస్థలకు మొత్తం రూ.3.55 లక్షల జరిమానా విధించినట్లు వెల్లడించారు.జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి బి. ప్రత్యూష నమోదు చేసిన కేసుల విచారణ అనంతరం ఈ మేరకు జరిమానాలు విధించినట్లు పేర్కొన్నారు.

జరిమానా విధించిన సంస్థల వివరాలు:

పట్టణంలోని వరుణ్ బార్ అండ్ రెస్టారెంట్‌కు రూ.1,0 0,000.డీబీ హోల్‌సేల్ సంస్థకు రూ.50,000.సప్తగిరి ఆయిల్స్ సంస్థకు రూ.50, 000.ఇతర 11 కేసులకు సంబంధించి రూ.1,55,00 0.మొత్తం 14 కేసుల్లో రూ. 3,55,000 జరిమానా విధించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లాలోని హోటళ్లు, రెస్టారెంట్లు, కిరాణా దుకాణాలు, ఆహార తయారీ, విక్రయ సంస్థల నిర్వాహకులు తప్పనిసరిగా ఆహార భద్రతా ప్రమాణాలను పాటించాలని సూచించారు. ఆహార పదార్థాల తయారీ, నిల్వ, విక్రయాల సమయంలో నాణ్యత, పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రతి ఆహార వ్యాపార సంస్థ చెల్లుబాటయ్యే ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ కలిగి

ఉండటంతో పాటు, దానిని వినియోగదారులకు కనిపించే ప్రదేశంలో ప్రదర్శించాలని సూచించారు.నాణ్యత లేని ఆహార పదార్థాల విక్రయాలు, తప్పుడు లేబుళ్లతో ఉత్పత్తుల అమ్మకాలు, సురక్షితం కాని ఆహార పదార్థాల సరఫరా, పరిశుభ్రత భద్రతా ప్రమాణాల ఉల్లంఘనలను తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించారు. వినియోగదారులకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందించడం ప్రతి ఆహార వ్యాపార సంస్థ బాధ్యత అని పేర్కొన్నారు. నిబంధనలు పాటించని సంస్థలపై తనిఖీలు నిర్వహించి, చట్టప్రకారం జరిమానాలు విధించడంతో పాటు కఠిన చర్యలు తీసుకుం టామని ఫుడ్ సేఫ్టీ అధికారి స్పష్టం చేశారు.

రిమ్స్‌లో పెండింగ్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి

రోగులకు మెరుగైన వైద్య సే వలు, వసతులు కల్పించాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 30,(ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ రిమ్స్ ఆసుప త్రిలో కొనసాగుతున్న అభి వృద్ధి పనులు, పెండింగ్ సమస్యలను యుద్ధప్రాతిపది కన పరిష్కరించి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు, అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించ రాదని స్పష్టం చేశారు. శుక్రవారం రిమ్స్ మెడికల్ కళా శాలలో డైరెక్టర్ ఛాంబర్‌లో రిమ్స్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ ఉన్నత స్థాయి సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతి, వైద్య సేవలు, మౌలిక వసతులు, పరిష్కరించాల్సిన పెండింగ్ స మస్యలపై సమగ్రంగా సమీ క్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసు పత్రిలో పెండింగ్‌లో ఉన్న సివిల్ పనులు, విద్యుత్ మరమ్మతులు, ఆక్సిజన్ పైప్ లైన్ కు సంబంధించిన సమ స్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. నిర్దేశించిన కాలపరిమి తిలోగా అన్ని పనులను పూర్తి చేసి, రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్య నిర్వహణ, రోగుల సంరక్షణ, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు.

శానిటేషన్ వర్కర్లు, పేషెంట్ కేర్ సిబ్బంది, సెక్యూరిటీ గా ర్డులు విధుల పట్ల బాధ్య తాయుతంగా వ్యవహరించేలా, సమయపాలన పాటించేలా సంబంధిత కాంట్రాక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అదేవిధంగా ఆసు పత్రి ప్రాంగణంలో నిరుప యోగంగా ఉన్న పాత సామగ్రి, స్క్రాప్ వస్తువులను నిబంధనల ప్రకారం కండెమ్నే షన్ ప్రక్రియ చేపట్టి తక్షణమే తొలగించాలని ఆర్ఎంఓ డాక్టర్ విజయసారథిని ఆదేశించారు.రిమ్స్‌లో వైద్య సేవల నాణ్యతను మెరుగు పరచడంతో పాటు రోగులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమా వేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్ రావు, రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ జై సింగ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. సాధన, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాంకుమార్, మున్సిపల్ సహాయ ఇంజనీర్ అరుణ్, డ్రగ్ ఇన్‌స్పెక్టర్, పీడియాట్రిక్, గైనకాలజీ వైద్య నిపుణులు, పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖల ఇంజనీరింగ్ అధికారులు, రిమ్స్ విభాగా ధిపతులు, సంబంధిత అధి కారులు పాల్గొన్నారు.

భారంగా ఇళ్ల నిర్మాణం

హైదరాబాద్ : దేశీయ రియల్ ఎస్టేట్ రంగాన్ని ప్రస్తుతం ధరల మంట తీవ్రంగా వేధిస్తోంది. నిర్మాణ రంగానికి అత్యంత కీలకమైన సిమెంట్, ఇనుము , ఇటుకలు, కంకర , ఇతర ముడిసరుకుల ధరలు విపరీతంగా పెరగడం కొత్త ప్రాజెక్టుల నిర్మాణ వ్యయాన్ని ఆకాశానికి ఎత్తేసింది. దీనికి తోడు రవాణా ఖర్చులు, నిపుణులైన కార్మికుల వేతనాలు పెరగడంతో ప్రాజెక్ట్ వ్యయాలు అంచనాలను మించిపోతున్నాయని రియల్ ఎస్టేట్ డెవలపర్లు , బిల్డర్ల సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. కొంతకాలంగా అంతర్జాతీయ పరిణామాలు, ఇంధన ధరల పెరుగుదల ప్రభావంతో స్టీల్ మరియు సిమెంట్ ధరల్లో తీవ్రమైన హెచ్చుతగ్గులు నమోదవుతున్నాయి. ప్రాజెక్ట్ ప్రారంభంలో అనుకున్న అంచనా వ్యయానికి , ప్రాజెక్ట్ పూర్తయ్యే సమయానికి అవుతున్న వాస్తవ వ్యయానికి మధ్య భారీ వ్యత్యాసం కనిపిస్తోందని డెవలపర్లు వాపోతున్నారు. లాభాల మార్జిన్లు దారుణంగా పడిపోవడమే కాకుండా, ఇప్పటికే ప్రారంభించిన ప్రాజెక్టులను అనుకున్న సమయానికి పూర్తి చేయడం బిల్డర్లకు పెద్ద సవాలుగా మారింది.పెరిగిన నిర్మాణ వ్యయాల భారాన్ని మోయలేక డెవలపర్లు అనివార్యంగా ఆ అదనపు భారాన్ని చదరపు అడుగు రేట్ల రూపంలో గృహ కొనుగోలుదారులపైనే వేయాల్సి వస్తోంది. దీనివల్ల హైదరాబాద్ వంటి మహానగరాల్లో సొంతింటి కల నెరవేర్చుకోవాలనుకునే సామాన్య, మధ్యతరగతి వర్గాలకు ఇళ్ల ధరలు మరింత దూరమవుతున్నాయి. ఇప్పటికే రూ. 50 లక్షల లోపు లభించే అందుబాటు ధరల ఇళ్ల ప్రాజెక్టులు తగ్గిపోయి, సగటు ఫ్లాట్ , ఫ్లాట్ ధర రూ. 1 కోటికి పైగా చేరుకోవడానికి ఈ నిర్మాణ వ్యయాల పెరుగుదలే ప్రధాన కారణం.ఈ సంక్షోభం నుంచి నిర్మాణ రంగాన్ని గట్టెక్కించేందుకు ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని నరెడ్కో , క్రెడాయ్ వంటి రియల్టర్ల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. నిర్మాణ సామాగ్రిపై విధిస్తున్న జీఎస్టీ శ్లాబులను తగ్గించాలని, సిమెంట్ మరియు స్టీల్ ధరల కృత్రిమ పెంపుదలను అరికట్టేందుకు ఒక నియంత్రణ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాయి. ప్రాజెక్టుల నిర్మాణ వ్యయం తగ్గితేనే గృహ కొనుగోలుదారులకు ఉపశమనం లభించడంతో పాటు రియల్ ఎస్టేట్ మార్కెట్ స్థిరమైన వృద్ధి సాధిస్తుందని బిల్డర్లు పేర్కొంటున్నారు.

నిషేధిత పొగాకు ఉత్పత్తులు పట్టివేత

హైదరాబాద్ మలక్పేట్లో నిషేధిత పొగాకు ఉత్పత్తుల అక్రమ రవాణాపై పోలీసులు తనిఖీలునిర్వహించారు. మూసారాంబాగ్ రోడ్డులోని మోర్ సూపర్ మార్కెట్ వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా నిషేధిత పొగాకు ఉత్పత్తులు పట్టుబడింది. ఆటోలో అక్రమంగా పొగాకు ఉత్పత్తులను తరలిస్తుండగా ఎస్ఐ తేజ్య నాయక్ బృందం గుర్తించింది. ఆటో డ్రైవర్ను విచారించగా సిరిపురం కాలనీలోని గోదాములో భారీ నిల్వలుబయటపడ్డాయి. పోలీసులు గోదామును తనిఖీ చేసి నిషేధిత పొగాకు ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. వ్యాపారి మధుసూదన్ (61), ఆటో డ్రైవర్ ధూప సుధాకర్ను అదుపులోకి తీసుకున్నారు. గుడిమల్కాపూర్, కిషన్బాగ్ ప్రాంతాల నుంచి పొగాకు ఉత్పత్తులు తీసుకొచ్చి మలక్పేట్ పరిసర ప్రాంతాల్లోని పాన్ షాపులకు సరఫరా చేస్తున్నట్లు విచారణలో వెల్లడి అయింది. నిషేధిత పొగాకు ఉత్పత్తులతో పాటు రవాణాకు ఉపయోగించిన ఆటోను సీజ్ చేశారు.

మచిలీపట్నంలో వర్ష బీభత్సం..

రెండు రోజులైనా తగ్గని నీరు

జలమయమైన రహదారులు.. ప్రజలకు తప్పని ఇక్కట్లు

మచిలీపట్నం అర్నబ్ తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు మచిలీపట్నం నగరం జలమయమైంది. ఎటు చూసినా రోడ్లపై వర్షపు నీరు ప్రవహిస్తుండటంతో నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం కురిసి రెండు రోజులు గడుస్తున్నప్పటికీ రహదారులపై నీరు ఏమాత్రం తగ్గకపోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.నగరంలోని పలు ప్రాంతాల్లో రహదారులు వర్షపు నీటితో నిండిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. రోడ్లపై నిలిచిపోయిన నీరు డ్రైనేజీలను తలపిస్తుండటంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా నిత్యం రాకపోకలు సాగించే ప్రజలు, పనుల నిమిత్తం బయటకు వెళ్లేవారు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు.వర్షపు నీరు సకాలంలో బయటకు వెళ్లకపోవడంతో నగరంలో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తే ప్రమాదం

రైతులు యాసంగి పంటలు వే యొద్దన్న

ముఖ్యమంత్రి ఆయనకి పదవి ఎందుకు?

-మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ నాయకులు ఆదిలాబాద్‌లో రైతు గర్జన సభను ఏ ము ఖం పెట్టుకొని నిర్వహిస్తు న్నారని ప్రశ్నించారు. శుక్రవా రం ఆదిలాబాద్ జిల్లా ఇంద్ర వెల్లిలో నిర్వహించిన పాంచ జన్య సంకల్ప సభలో ఆమె ప్రసంగించారు. కాంగ్రెస్, బీ ఆర్ ఎస్, బీజేపీ పాలకులు ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి ని పూర్తిగా విస్మరించారని ధ్వజమెత్తారు. సహజ సంప దలు, అడవులు, నదులు ఉన్నప్పటికీ జిల్లా ప్రజలు పే దరికంలో మగ్గిపోవడానికి పాలకుల నిర్లక్ష్యమే కారణ మని ఆరోపించారు. ఆదిలా బాద్ జిల్లా ప్రజల ఆశీర్వా దం, ఆదివాసీల దీవెనలు పొందేందుకే తాము ఇక్కడి కి వచ్చామని పేర్కొన్నారు.

ఆదివాసీల త్యాగాలను వి స్మరించిన పాలకులు విప్లవ పోరాటాలకు వేదికైన ఇంద్ర వెల్లి పుణ్యభూమికి పాదా భివందనం చేస్తున్నట్లు కవి త తెలిపారు. స్వాతంత్ర్య పోరాట యోధులు రాంజీ గోండు, వన్నెల ఎల్లన్న, వె డమ రాము, కొమురం భీ మ్, సిడాం శంబు, కొమురం సూరు వంటి మహనీయుల త్యాగాలను స్మరించుకున్నా రు. తమ హక్కుల కోసం పో రాడిన ఆదివాసీలపై గతం లో కాంగ్రెస్ ప్రభుత్వం కా ల్పులు జరిపిందని ఆరోపిం చారు. ఇంద్రవెల్లి అమర వీ రుల కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున అందిస్తామ ని హామీ ఇచ్చిన ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అధి కారంలోకి వచ్చాక రూ. 5 ల క్షలతో సరిపెట్టారని విమ ర్శించారు. ఆదివాసీల త్యా గాలను గుర్తించడంలో ప్రభు త్వాలు విఫలమయ్యాయని మండిపడ్డారు. ఆదివాసీల పోరాట స్ఫూర్తితో ప్రజల స మస్యల పరిష్కారానికి ఉ ద్యమిస్తామని స్పష్టం చేశా రు. సాగునీటి ప్రాజెక్టులపై ని ర్లక్ష్యమెందుకు? ఉమ్మడి ఆ దిలాబాద్ జిల్లాలో సాగునీ టి ప్రాజెక్టులను పూర్తిచేయ డంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు విఫలమయ్యా యని కవిత ఆరోపించారు. గోదావరి, ప్రాణహిత వంటి నదులు ఉన్నప్పటికీ రైతు లకు సాగునీరు అందని పరి స్థితి నెలకొందన్నారు. తు మ్మిడిహెట్టి ప్రాజెక్టును పూర్తి చేసి ఉంటే రెండున్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందే దని పేర్కొన్నారు. పన్నెండే ళ్లుగా ప్రాజెక్టు పేరుతో ప్రజ లకు హామీలు ఇస్తున్నారే తప్ప నిర్మాణం చేపట్టడం లే దని విమర్శించారు. కాగజ్ నగర్ ప్రాంతంలో లక్షా ఐదు వేల ఎకరాలకు సాగునీరు అందాల్సి ఉండగా కేవలం ఆరు వేల ఎకరాలకే పరిమి తమైందని తెలిపారు. కేపీ రావు, జగన్నాథ ప్రాజెక్టులు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉ న్నాయని ఆవేదన వ్యక్తం చే శారు. తుమ్మిడిహెట్టి నిర్మా ణానికి సంబంధించి మహా రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరపడంలో ఆలస్యం ఎం దుకని ప్రశ్నించారు. ప్రాజెక్టు ను 152 మీటర్ల ఎత్తుతో ని ర్మించి, ఒప్పందం ప్రకారం 148 మీటర్ల వద్ద నీటిని ని ల్వ చేయాలని సూచించా రు. రైతులను పంటలు వే యొద్దంటే ఎలా బతకాలి? వ్యవసాయంపైనే ఆధార పడి జీవిస్తున్న రైతులను పంటలు వేయవద్దని చెప్ప డం ఎంతవరకు సమంజ సమని కవిత ప్రశ్నించారు. కరవు పరిస్థితులు ఏర్పడ తాయని ముందుగానే తెలి సినా ప్రభుత్వం ప్రత్యామ్నా య చర్యలు చేపట్టలేదని ఆ రోపించారు. రైతులకు సాగు నీరు, విద్యుత్తు, యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. వ్యవ సాయం తప్ప మరో జీవనా ధారం లేని రైతులు పంటలు వేయకపోతే కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ప్ర శ్నించారు. రైతులకు అండ గా నిలవాల్సిన ప్రభుత్వం బాధ్యతల నుంచి తప్పించు కుంటోందని విమర్శించారు. రైతుల సంక్షేమం, వ్యవసా య అభివృద్ధికి తమ పార్టీ ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తుంద ని వెల్లడించారు. చనఖా, కొ రాటా వ్యయం పెంపుపై స మాధానం చెప్పాలి, చన ఖా--కొరటా ప్రాజెక్టు నిర్మాణ అంచనా వ్యయాన్ని రూ. 36 8 కోట్ల నుంచి రూ. 2,100 కోట్లకు పెంచడంపై కవిత తీ వ్ర ఆరోపణలు చేశారు. ని ర్మాణ సామగ్రి ధరలు పెరిగి నప్పటికీ ప్రాజెక్టు వ్యయం ఇంత భారీగా పెరగడం వె నుక కారణాలేమిటని ప్రశ్నిం చారు. ఈ వ్యవహారంలో భారీ అవినీతి జరిగిందని ఆ రోపిస్తూ మాజీ మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, జోగు రామ న్నలను నిలదీశారు. పెరిగిన వ్యయంతో ఎవరు లబ్ధి పొం దారో ప్రజలకు వివరించాల ని డిమాండ్ చేశారు. అవినీ తి సొమ్ము ఎవరి ఖాతాల్లోకి చేరిందో సమాధానం చెప్పా లని అన్నారు. ప్రజాధనంతో చేపట్టే ప్రాజెక్టుల్లో పారదర్శక త ఉండాలని పేర్కొన్నారు.

బీఆర్ఎస్ రైతు గర్జన కాదు, అది నేతల మధ్య నెలకొన్న తర్జనభర్జన అని, హరీష్ రావు సభ పెడితే కేటీఆర్ ను పిలవలేదని, ఆదిలాబా ద్ లో హరీష్ రావును పిల వకుండా కెటిఆర్ సభ పెడు తున్నారని, ఇది వారద్దరి మధ్య నెలకొన్న తర్జనభర్జ సభ అని ఆరోపించారు. ఆ దిలాబాద్‌లో బీఆర్ఎస్ ని ర్వహించనున్న రైతు గర్జన సభపై కవిత విమర్శలు గు ప్పించారు. పదేళ్లపాటు అధి కారంలో ఉన్న బీఆర్ఎస్ ప్ర భుత్వం ఆదిలాబాద్ జిల్లా కు ఏం చేసిందో ముందుగా చెప్పాలని డిమాండ్ చేశా రు. జిల్లాకు విశ్వవిద్యాల యం, ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. లక్షల క్వింటాళ్ల పత్తి పండించే జిల్లాలో అ ప్పటి పరిశ్రమల శాఖ మం త్రి కేటీఆర్ వస్త్ర పరిశ్రమల పార్కును ఎందుకు ఏర్పా టు చేయలేదని నిలదీశారు. సిర్పూర్ కాగజ్‌నగర్ కాగిత పు పరిశ్రమ కార్మికుల సమ స్యలను పరిష్కరించలేదని విమర్శించారు. ఆదిలాబాద్ సిమెంట్ కార్పొరేషన్ పరిశ్ర మ పునరుద్ధరణలోనూ బీ ఆర్ ఎస్, కాంగ్రెస్, బీజేపీలు విఫలమయ్యాయని ఆరో పించారు. ఆదిలాబాద్ సిసి ఐ తెరవక పోవడానికి మొ దటి కారణం బిఆర్ఎస్, రెండవ కారణం కాంగ్రెస్, మూడవ కారణం బిజెపి అని ఆమె ఆరోపించారు. సి ద్దిపేట, సిరిసిల్ల నాయకు ల మధ్య విభేదాలతో బీ ఆర్ ఎస్ కార్యకర్తలు అయో మ యానికి గురవుతున్నారని వ్యాఖ్యానించారు. రైతులకు సాగునీరు అందించని నా యకులు రైతు గర్జన పేరుతో సభలు నిర్వహించడం హా స్యాస్పదమన్నారు. విద్య, వైద్య రంగాల్లో వెనుకబాటు సహజ వనరులు పుష్కలం గా ఉన్నప్పటికీ ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధిలో వెనుకబ డిందని కవిత ఆవేదన వ్య క్తం చేశారు. జిల్లాలోని సు మారు 750 గ్రామాలకు కనీ సం పాఠశాల సౌకర్యం లేద ని పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లాలో తలసరి ఆదాయం రూ. 11 లక్షలు ఉంటే ఉమ్మ డి ఆదిలాబాద్ జిల్లాలో రూ. 2 లక్షలు కూడా లేదని తెలిపారు. విద్య, వైద్యం, ఉ పాధి అవకాశాల కొరతతో ప్రజలు ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని అన్నారు. రి మ్స్ ఆసుపత్రిలో చిన్నారుల మరణాల ఘటనపై ముఖ్య మంత్రి స్పందించలేదని ఆ రోపించారు. ఆదివాసీ మహి ళల్లో రక్తహీనత సమస్య తీ వ్రంగా ఉందని, పోషకాహా రం అందించడంలో ఐటీడీఏ విఫలమవుతోందని విమ ర్శించారు. జీవో 57తో పా టు ఆదివాసీలకు సంబం ధించిన 27 జీవోలను తిరిగి అమలు చేయాలని డిమాం డ్ చేశారు. యువతకు రూ. 2 లక్షల నుంచి రూ. 20 కోట్ల వరకు రుణాలు పాంచజ న్యం పేరుతో ఐదు ప్రధాన అంశాలకు ప్రాధాన్యం ఇస్తూ ప్రజల ముందుకు వస్తున్నా మని కవిత వెల్లడించారు. పేదలకు ప్రైవేటు రంగం లో నూ మెరుగైన ఉచిత విద్య, వైద్యం అందించడమే తమ లక్ష్యమన్నారు. అనారోగ్యం పాలైతే సామాన్య కుటుంబా లు నెలల తరబడి సంపా దించిన సొమ్మును వైద్యా నికి ఖర్చు చేయాల్సి వస్తోం దని ఆవేదన వ్యక్తం చేశారు. యువత తమ ఆలోచనల కు అనుగుణంగా వ్యాపారా లు ప్రారంభించేందుకు రూ. 2 లక్షల నుంచి రూ. 20 కోట్ల వరకు రుణాలు అందించే విధంగా చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారు. యువతను ఉద్యోగాల కో సం ఎదురుచూసేవారిగా కా కుండా ఉపాధి కల్పించే స్థా యికి తీసుకెళ్లాలన్నదే తమ సంకల్పమని పేర్కొన్నారు.

సామాజిక న్యాయం చేతల్లో చూపిస్తున్నాం సామాజిక న్యాయం గురించి మాటలు చెప్పడం కాదని, ఆచరణలో చూపించాలని కవిత అన్నా రు. రెండు ఎమ్మెల్సీ స్థానా లకు తమ పార్టీ తరఫున బీ సీ వర్గాలకు చెందిన శ్రీకాంత్ గౌడ్, ఆకాశ్‌లను అభ్యర్థు లుగా ప్రకటించామని తెలి పారు. రాజకీయ నేపథ్యం, ఆర్థిక బలం లేకపోయినా చ దువుకున్న యువకులకు అవకాశాలు కల్పిస్తున్నామ ని చెప్పారు. యువత రాజ కీయాల్లోకి వస్తేనే వ్యవస్థలో మార్పు సాధ్యమవుతుం ద ని అభిప్రాయపడ్డారు. రాజ కీయాలు మారితే రాష్ట్ర భ విష్యత్తు మారుతుందని పేర్కొన్నారు. ఆదిలాబాద్ నుంచే రాజకీయ మార్పున కు శ్రీకారం పుట్టాలని ఆమె కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీల అమ లుపై ప్రజలు ఎదురుచూస్తు న్నారని కవిత అన్నారు. రెం డు నెలలకోసారి ఆదిలాబా ద్ జిల్లాకు వస్తానని చెప్పిన ముఖ్యమంత్రి హామీ నిలబె ట్టుకోలేదని విమర్శించారు. బీజేపీ మతాల మధ్య విభే దాలు సృష్టించి రాజకీయ ల బ్ధి పొందేందుకు ప్రయత్ని స్తోందని ఆరోపించారు. తె లంగాణలో హిందూ, ము స్లింలు సోదరభావంతో జీ వించాలని ఆకాంక్షించారు. అన్ని రాజకీయ పార్టీల పా లనను చూసిన ప్రజలు కొత్త రాజకీయ ప్రత్యామ్నాయం కోరుకుంటున్నారని పేర్కొ న్నారు. నాగోబా తల్లి ఆశీ స్సులతో తమ పార్టీ తొలి విజయ పతాకం ఆదిలాబా ద్ జిల్లా నుంచే ఎగురుతుం దని విశ్వాసం వ్యక్తం చేశా రు. ఆదివాసీలు, జిల్లా ప్రజ ల దీవెనలతో అన్ని నియో జకవర్గాల్లో తమ పార్టీ అభ్య ర్థులను గెలిపించాలని కోరా రు. ప్రజల హక్కులు, రైతు ల సంక్షేమం, యువత భవి ష్యత్తు కోసం నిరంతరం పో రాడుతామని కవిత స్పష్టం చేశారు.